# ఏఐ రంగంలో భారత్‌దే హవా




(మొదటి పేజీ తరువాయి)
"ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో మనం నిర్మించుకున్న 'డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్' ఒక అద్భుతం. దీనివల్ల ఏఐ టెక్నాలజీ దేశవ్యాప్తంగా వేగంగా విస్తరిస్తోంది. జనాభా ప్రాతిపదికన సమస్యలను పరిష్కరించడానికి మన వ్యవస్థ ఎంతగానో ఉపయోగపడుతోంది. అందుకే గ్లోబల్ సీఈఓలు మన దేశంలోని డీప్ టెక్ స్టార్టప్స్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో పెట్టుబడులు పెట్టడానికి ఉత్సాహం చూపిస్తున్నారు" అని అన్నారు.

**కఠిన చట్టాలు తప్పవు!** : సాంకేతికత ఎంత మంచిదో, డీప్‌ఫేక్స్ అంత ప్రమాదకరంగా
మారుతున్న నేపథ్యంలో, దానిపై మంత్రి స్పందించారు. "సమాజంలో డీప్‌ఫేక్స్ సమస్య రోజురోజుకూ పెరిగిపోతోంది. మన పిల్లలను, సమాజాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది. ప్రస్తుతం ఉన్న నిబంధనలు సరిపోవు. మరింత కఠినమైన రెగ్యులేషన్స్ అవసరం. దీనిపై పార్లమెంట్‌లో ఏకాభిప్రాయం తీసుకురావాలి" అని మంత్రి చెప్పారు. నెట్‌ఫ్లిక్స్, యూట్యూబ్, మెటా (ఫేస్‌బుక్), ఎక్స్ వంటి సంస్థలు కచ్చితంగా భారత రాజ్యాంగానికి, చట్టాలకు లోబడి పని చేయాల్సిందేనని స్పష్టం చేశారు. వయసు ఆధారిత ఆంక్షలు విధించే దిశగా పరిశ్రమ వర్గాలతో చర్చలు జరుపుతున్నట్లు వెల్లడించారు.

**మేక్ ఇన్ ఇండియా సత్తా** : ఈ సదస్సులో భారత్ తన సొంత ఏఐ మోడల్స్‌ను ప్రదర్శించింది. "మన దేశీయ మోడల్స్ ప్రపంచస్థాయి ప్రమాణాలకు ఏమాత్రం తీసిపోవు. గ్లోబల్ బిగ్ మోడల్స్‌తో (చాట్ జీపీటీ, జెమినై వంటివి) ఇవి పోటీ పడుతున్నాయి. ఐఐటీ బాంబే కన్సార్టియం, సర్వం ఏఐ, టెక్ మహీంద్రా వంటి 12 సంస్థలు భారతీయ డేటాసెట్స్ ఆధారంగా వీటిని రూపొందించాయి. 'ఏఐ మిషన్ 2.0'లో భాగంగా వీటికి భారీ మౌలిక సదుపాయాలు కల్పిస్తాం" అని వైష్ణవ్ తెలిపారు.

**యువతలో ఫుల్ జోష్** : ఈ సమ్మిట్‌కు వచ్చిన స్పందన చూసి మంత్రి ఆనందం వ్యక్తం చేశారు. "ఏఐ సమ్మిట్‌లో ఉత్సాహం ఉప్పొంగుతోంది. ఇప్పటివరకు 3 లక్షల మందికి పైగా యువకులు, పరిశోధకులు, విద్యార్థులు రిజిస్టర్ చేసుకున్నారు. సెషన్లన్నీ హౌస్ ఫుల్ అవుతున్నాయి. దేశవ్యాప్తంగా యువతలో ఒక కొత్త ఎనర్జీ కనిపిస్తోంది" అని అన్నారు. ఈ సమ్మిట్‌లో పాలసీ మేకర్లు, గ్లోబల్ ఇండస్ట్రీ లీడర్లు, ఇన్వెస్టర్లు, ఇన్నోవేటర్లు ఒకే వేదికపైకి వచ్చారు. గురువారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ సదస్సులో ప్రారంభోపన్యాసం చేయనున్నారు. అందరికీ అందుబాటులో ఉండే ఏఐ అభివృద్ధిపై భారత్ విజన్‌ను ప్రధాని ప్రపంచానికి చాటిచెప్పనున్నారు.

# ధవలేశ్వరం బ్యారేజ్ గేట్లకు రూ.150 కోట్ల నిధులు



(మొదటి పేజీ తరువాయి)
బ్యారేజ్‌లోని 117 గేట్లను తొలగించి వాటి స్థానంలో అధునాతనమైన కొత్త గేట్లను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ పనుల ద్వారా గోదావరి జలాలు సమర్థవంతంగా నిల్వ ఉండి, డెల్టా ప్రాంత రైతులకు సాగునీటి సమస్యలు తగ్గుతాయని ఆయన తెలిపారు. ఈ సీజన్‌లోనే అన్ని పనులు పూర్తి చేసి, కొత్త గేట్లను పూర్తి స్థాయిలో అమర్చనున్నట్లు మంత్రి రామానాయుడు ప్రకటించారు. టెండర్లు, ఇతర చర్యలు వేగంగా పూర్తి చేసి త్వరితగతంగానే కొత్త గేట్లను ఏర్పాటు చేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.
గతంలో 2014-19లో ధవలేశ్వరం గేట్లు ప్రమాదకరంగా ఉన్నాయని.. టీడీపీ ప్రభుత్వంలో 58 కొత్త గేట్లు ఏర్పాటు చేసినట్లు మంత్రి గుర్తుచేశారు. తిరిగి ఇప్పుడు మిగిలిన 117 గేట్లను కూడా కొత్తవి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 2019-24 మధ్య కాలంలో ధవలేశ్వరం గేట్లు ప్రమాదకరంగా ఉన్నాయని సీడబ్ల్యూసీ హెచ్చరించినప్పటికీ గత ప్రభుత్వం పట్టించుకోలేదని మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు.

## నేటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా శనగల కొనుగోళ్లు



(మొదటి పేజీ తరువాయి)
ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం నుండి మంగళవారం ఆదేశాలు అందాయని, నేటి నుంచి CM APP ద్వారా అన్ని జిల్లాల్లో కొనుగోళ్ల ప్రక్రియ ప్రారంభించేందుకు చర్యలు తీసుకున్నామని మంత్రి తెలిపారు. ప్రతి జిల్లాలో జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన ఉన్న ఋణాజలు కొనుగోళ్లను పర్యవేక్షిస్తాయని, అవసరమైన మార్గదర్శకాలను ఇప్పటికే జారీ చేసినట్లు పేర్కొన్నారు. వ్యవసాయం, ఉద్యానవనం, లీగల్ మెట్రాలజీ, మార్కెటింగ్, ఏపీ మార్క్‌ఫెడ్, సివిల్ సప్లైస్ తదితర శాఖల సమన్వయంతో రైతు సేవా కేంద్రాల్లో కొనుగోళ్లు జరుగుతాయని తెలిపారు. PACS, FPOలు, స్వయం సహాయక సంఘాలు వంటి విశ్వసనీయ ఉప-ఏజెన్సీలను రంగంలోకి దింపి పారదర్శకంగా కొనుగోళ్లు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ఈ సీజన్‌లో సుమారు 3.25 లక్షల హెక్టార్లలో శనగల సాగు జరిగిందని, దాదాపు 3.77 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి అంచనా ఉన్నట్లు మంత్రి వివరించారు. రైతులు తమ ఉత్పత్తిని సమీప RSKలలో నమోదు చేసుకోవాలని, CM APP ద్వారా షెడ్యూల్ ప్రకారం కొనుగోళ్లు చేపడతామని తెలిపారు. కొనుగోలు చేసిన శనగలను CWC/SWC గోదాముల్లో నిల్వ చేస్తామని, రైతులకు చెల్లింపులు 15 రోజుల లోపు నేరుగా అందేలా చర్యలు తీసుకుంటామని మంత్రి అచ్చెన్నాయుడు భరోసా ఇచ్చారు. రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

# దినదిన ప్రవర్ధమానమై ఎదిగిన ఎయిమ్స్

(మొదటి పేజీ తరువాయి)
రోగి సంరక్షణ అనే మూడు స్తంభాలపై నిలిచి ఉంది. అయితే, నేడు మీరు నమ్మకం అనే నాలుగో స్తంభాన్ని కూడా చేర్చాలని నేను కోరుకుంటున్నాను.

**మీరు ఈ దేశపు హీరోలు** : మీరు ఈ దేశం యొక్క నిజమైన హీరోలు అన్న విషయాన్ని గుర్తుంచుకోండి, సాంకేతికత నానాటికీ మార్పు చెందుతోంది, మీ నైపుణ్యానికి ఏఐ (కృత్రిమ మేధస్సు) సహాయం చేస్తుంది. కానీ వైద్యుడి స్పర్శలోని స్వస్థత శక్తి సాటిలేనిది. కొన్నిసార్లు రోగాన్ని నయం చేసేది కేవలం మందుల ప్రిస్క్రిప్షన్ మాత్రమే కాదు, భరోసా. డబ్బు చెల్లించలేని రోగిని మీరు ఎలా చూస్తారు, నిరక్షరాస్యులకు మీరు ఎలా వివరిస్తారు అనే దానిపై మీరిచ్చే భరోసా ఆధారపడి ఉంటుంది. మీరు ఈ రోజు అందుకునే పట్టా కేవలం వైద్యవిద్య పూర్తి చేసిన సర్టిఫికేట్ కాదు, ఇది నిరంతరం నేర్చుకోవడానికి ఒక లైసెన్స్. డాక్టర్ నేర్చుకోవడం ఆపివేసిన క్షణమే, రోగులు ఇబ్బంది పడతారు. జీవితంలో రెండు ముఖ్యమైన అలవాట్లను అలవర్చుకోండి. క్రమం తప్పకుండా చదవడం, లోతుగా ఆలోచించడం. వినయం అనేది వైద్యుడి గొప్ప లక్షణం. గిరిజన ప్రాంతాలను సందర్శించండి. అక్కడి అనారోగ్య సమస్యలపై దృష్టిసారించండి. మానసిక ఆరోగ్య సవాళ్లను అర్థం





చేసుకోండి. వైద్యం అనేది నిరంతర అభ్యాస వృత్తి. ఆరోగ్య సంరక్షణ విధానాన్ని ఏఐ సమూలంగా మార్చేసింది. కానీ, అది రోగి చేతిని పట్టుకోలేదు. సాంకేతికత మానవ మేధస్సుకు సహాయం చేయాలి కానీ శాసించకూడదు.

**విధినిర్వహణలో నైతికత మరువద్దు!** : సామాజిక మాధ్యమాల పరిశీలన వంటి సవాళ్లు ఉన్నప్పటికీ, మీ నైతిక నిబద్ధతను రక్షించుకోండి. లాభాపేక్షతో ఎప్పుడూ మందులను సూచించకండి, సౌకర్యం కోసం ఎప్పుడూ రాజీ పడకండి. మీ వృత్తి మీ హృదయంలోని మానవత్వాన్ని ప్రతిబింబించేలా ఉండనివ్వండి. ప్రతి డాక్టర్ వెనుక త్యాగం చేసిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రోత్సహించిన మెంటర్ ఉంటారు. ఓటమి అనేది విజయానికి బాట అని గుర్తుంచుకోండి. కష్టాలను అధిగమించే శక్తి మనకు ఉంది. ఎవరూ వెళ్లని మార్గంలో నడిస్తే... మీరు కచ్చితంగా విజయం సాధిస్తారు. మీరు తెల్ల కోటు ధరించినప్పుడు దానిని గౌరవం, క్రమశిక్షణ, అంకితభావంతో స్వీకరించండి. రోగులపై ప్రేమతో సేవలందిస్తూ ముందుకు సాగండి. చిత్తశుద్ధి, వినయంతో స్వస్థత చేకూర్చండని మంత్రి అన్నారు.
ఈ కార్యక్రమంలో కేంద్ర, ఆరోగ్య, రసాయన, ఎరువుల శాఖ మంత్రి అనుప్రియ పటేల్, మంగళగిరి ఎయిమ్స్ అధ్యక్షులు మేజర్ జనరల్ డాక్టర్ తపన్ కుమార్ సాహో, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ అంతం శాంత సింగ్, విశిష్ట అధ్యాపక సభ్యులు, పట్టభద్రులైన వైద్యులు, నర్సులు, ఆరోగ్య సంరక్షణులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఏప్రిల్‌లో తమిళనాడు, బంగాల్, కేరళ ఎన్నికలు!

(మొదటి పేజీ తరువాయి)
గత అసెంబ్లీ ఎన్నికల్లో బంగాల్‌లో అత్యధికంగా ఎనిమిది దశల్లో పోలింగ్ నిర్వహించారు. అదేవిధంగా, అసోంలో రెండు దశల్లో ఎన్నికలు జరిగాయి. తమిళనాడు, కేరళ, పుదుచ్చేరిలో ఒకే దశలో ఎన్నికల జరిగాయి.
ఇదిలా ఉండగా, ఎన్నికల జాబితాకు సంబంధించి తుది ప్రకటన ప్రక్రియ కూడా దాదాపు పూర్తైనట్లు తెలుస్తోంది. పుదుచ్చేరి ఇప్పటికే (ఫిబ్రవరి 14న) తుది ఓటరు జాబితాను విడుదల చేసింది. మరోవైపు, తమిళనాడు కూడా త్వరలో తుది జాబితాను ప్రకటించనుంది. అదేవిధంగా, కేరళలో ఫిబ్రవరి 21న తుది జాబితా విడుదల కానుంది. బంగాల్‌లో ఫిబ్రవరి 28న ఓటరు జాబితా ప్రకటించనున్నారు. ఇక అసోంలో ఎస్ఐఆర్ ప్రక్రియ అనంతరం ఫిబ్రవరి 10న తుది జాబితా విడుదలైంది.
మరోవైపు, అసోంలో అసెంబ్లీ ఎన్నికలను ఒకే దశలో లేదా గరిష్ఠంగా రెండు దశల్లో ఎన్నికలు నిర్వహించాలని స్థానిక రాజకీయ పార్టీలు ఈసీని కోరాయి. ఏప్రిల్ 14న బిహు పండుగ రావడంతో దాన్ని దృష్టిలో ఉంచుకుని ఎన్నికల తేదీలు నిర్ణయించాలని కూడా విజ్ఞప్తి చేశాయి. ఇదిలా ఉండగా, ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ నేతృత్వంలోని పూర్తి స్థాయి కమిషన్ బృందం అసోంలో ఎన్నికల సన్నద్ధతపై సమీక్ష నిర్వహిస్తోంది.

**ఈసీపై మమతా ఆరోపణలు!** : ఇదిలా ఉండగా,




బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ మంగళవారం ఈసీపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల కమిషన్ "తుగ్లకీ కమిషన్" లాగా ప్రవర్తిస్తోందని విమర్శించారు. బీజేపీ ఆదేశాల మేరకు రాష్ట్రంలోని ఓటర్ల జాబితాలను తారుమారు చేసేలా ఈసీ వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఈ మేరకు సీఎం మమతా విలేకరులతో మాట్లాడారు. ఈసీ నిబంధనలను ఉల్లంఘిస్తోందని, సుప్రీంకోర్టు ఆదేశాలను ధిక్కరిస్తుందని, గందరగోళ వాతావరణాన్ని సృష్టిస్తోందని ఆరోపించారు.
"ఈసీ బంగాల్‌లో ఓటర్లను టార్చర్ చేస్తోంది. వారు దిల్లీ సుల్తాన్ మహ్మద్ బిన్ తుగ్లక్ లాగా ప్రవర్తిస్తున్నారు. అలాగే, జర్మనీ నియంత అడాల్ఫ్ హిట్లర్ లాగా దారుణాలకు పాల్పడుతున్నారు. నా ప్రశ్న ఏమిటంటే ప్రజలు ప్రభుత్వాన్ని ఎన్నుకుంటారా, లేదా రాజకీయ పార్టీ తరపున పనిచేసే తుగ్లక్ కమిషన్నా ఇప్పటికే హరియాణా, బిహార్, మహారాష్ట్రల్లో ఫిర్యాదులు వచ్చాయి. అప్పుడు బంగాల్‌ను ఎందుకు లక్ష్యంగా చేసుకుంటున్నారు బీజేపీని సంతోషపెట్టడానికే ఈసీ ఇదంతా చేస్తోంది" అని బెనర్జీ ఆరోపించారు.
రాష్ట్రం నుంచి నియమించిన ఏడుగురు అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్లను సస్పెండ్ చేయడంపై మమతా ప్రశ్నించారు. అధికారులకు విచారణ లేదా షో-కాజ్ నోటీసులు ఎందుకు ఇవ్వలేదని అడిగారు. వారిలో కొందరు ఎస్ఐఆర్ ప్రక్రియను సజావుగా అమలు చేయడానికి కృషి చేశారన్నారు. ఇవి ముమ్మాటికీ ప్రతీకార చర్యలేనన్నారు. తాము ప్రజల, అధికారుల వెంటే ఉన్నామని, ఎప్పటికీ వారితోనే ఉంటామని ఆమె పేర్కొన్నారు. బంగాల్ ప్రభుత్వ అధికారులను బాధితులుగా చేస్తే, 100 శాతం వారిని రక్షిస్తామని తెలిపారు. అదేవిధంగా, రాష్ట్రంలో 160 మంది మరణాలకు ఎస్ఐఆర్ పని ఒత్తిడి కూడా కారణమని ఆమె ఆరోపించారు. మరోవైపు, తన నియోజకవర్గం భోవానిపుర్‌లో రెండు లక్షలకు పైగా ఓటర్లలో 40,000 మంది ఓటర్ల పేర్లు గల్లంతయ్యాయని వ్యాఖ్యానించారు.

# ఆక్వా రైతులకు యూనిట్‌కు రూ. 1.50కే విద్యుత్



(మొదటి పేజీ తరువాయి)
మంత్రి వెల్లడించిన వివరాల ప్రకారం.. ఆక్వాకల్చర్‌కు విద్యుత్ సబ్సిడీని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్నామని మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. ఆక్వాకు సంబంధించి జోన్ - నాన్ జోన్ విధానాన్ని అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియను ఫిషరీస్ శాఖ సమగ్రంగా నిర్వహించిందని స్పష్టం చేశారు. ఇందులో ఎలాంటి లోపాలు లేవని స్పష్టం చేశారు. ఏపీఈఆర్సీ ఆదేశాల ప్రకారం ఆక్వాకల్చర్‌కు యూనిట్‌కు రూ. 3.85 వసూలు చేయాల్సి ఉన్నప్పటికీ... ఆక్వా రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం రూ. 2.35 సబ్సిడీ భారం భరిస్తూ యూనిట్‌ను కేవలం రూ. 1.50 కే అందిస్తున్నదని మంత్రి తెలిపారు.
గత ప్రభుత్వంలో నోటిఫైడ్ ఆక్వాకల్చర్ జోన్ పేరుతో కేవలం పది ఎకరాలకే పరిమితం చేశారని మంత్రి గొట్టిపాటి అసెంబ్లీ వేదికగా సభ్యులకు వివరించారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం ఆ పరిమితులను సవరించి రైతులకు అనుకూల నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. గతంతో పోలిస్తే 50 వేల అదనపు ఆక్వాకల్చర్ విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 5 లక్షల 21 వేల మంది ఆక్వా రైతులు యూనిట్‌కు రూ. 1.50 చెల్లిస్తూ సబ్సిడీ ప్రయోజనం పొందుతున్నారని మంత్రి తెలిపారు. ఆక్వా రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.

# నెయ్యి కొనుగోలు విధానంలో విప్లవాత్మక మార్పులు

(మొదటి పేజీ తరువాయి)
తిరుమల వేదికగా మీడియాతో బీఆర్ నాయుడు మాట్లాడారు. 2024కి ముందు శ్రీవారి లడ్డూ ప్రసాదం నాణ్యత, రుచిపై విమర్శలు, భక్తుల అనుమానాలను పరిగణనలోకి తీసుకున్నామని చెప్పుకొచ్చారు. నెయ్యి కొనుగోలు విధానంలో ప్రస్తుత టీటీడీ బోర్డు విప్లవాత్మక మార్పులు చేపట్టిందని నొక్కిచెప్పారు. నెయ్యి కొనుగోలు విధానాలు, నిబంధనలలో కీలక మార్పులు తీసుకున్నామని బీఆర్ నాయుడు పేర్కొన్నారు.



# రూ. 194 కోట్లతో 100 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల భవనాల నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)
శాసన మండలిలో మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల భవనాలకు సంబంధించి ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ తో పాటు ఇతర సభ్యులడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెప్పారు. 12 పీహెచ్సీలకు కొత్త భవనాలు అవసరమని గుర్తించామని, ఆ దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గ్రామీణ పేదలకు విస్తృతమైన వైద్య సేవల్ని అందించేందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్ని మరింత పటిష్ఠం చేశామన్నారు. 976 పిహెచ్సీ భవనాలకు పూర్తి స్థాయిలో రిపేర్లు చేపట్టామని, అలాగే 152 కొత్త పిహెచ్సీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకున్నామని మంత్రి వివరించారు.

**త్వరలో 110 మంది డాక్టర్ల నియామకం** : గ్రామీణ ప్రాంతాల్లో 1144 పీహెచ్‌సిలు, పట్టణ ప్రాంతాల్లో 560 యుపిహెచ్‌సీలు ఉన్నాయని మంత్రి తెలిపారు. గ్రామీణ, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సేవల్ని మరింత చేరువ చేసేందుకు ఇటీవల 2500 మంది డాక్టర్లు, పారా మెడికల్ సిబ్బందిని నియమించామని, మరో 110 మంది డాక్టర్లను త్వరలో నియమించేందుకు చర్యలు తీసుకున్నామని మంత్రి సభకు తెలిపారు. వ్యక్తి ఆధారంగా (ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డు) ముందస్తు ఆరోగ్య





సంరక్షణా చర్యల్ని(ప్రివెంటివ్ హెల్త్ కేర్) చేపట్టాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 'సంజీవని' కార్యక్రమాన్ని తీసుకొచ్చారని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు కావాల్సిన సిబ్బంది నియామకానికి టాటా ఎండి తోనూ, అదేవిధంగా టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్మేషన్ కోసం గేట్స్ ఫౌండేషన్ తోనూ ప్రభుత్వం ఒప్పందాన్ని కుదుర్చుకుందన్నారు. సంజీవని కార్యక్రమం అమలులో భాగంగా సిబ్బంది అందరికీ శిక్షణ కూడా ఇచ్చామన్నారు.

**కొత్తగా 19 డయాలసిస్ సెంటర్లు మంజూరు చేశాం** : పీహెచ్సీల్లో అవకాశం ఉన్నచోట శిక్షణ పొందిన డాక్టర్లు, నర్సింగ్ స్టాఫ్ ప్రసవాల్ని నిర్వహిస్తున్నారని మంత్రి తెలిపారు. ప్రసవాలు చేసేందుకు అల్ట్రా స్కాన్లు, టిఫా స్కాన్ల అవసరముంటుందని, 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాల్లో (సిహెచ్‌సిల్లో) ఇవి జరుగుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరి హెల్త్ రికార్డును డిజిటలైజ్ చేయాలనే ఉద్దేశంతో ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ (ఏబిడిఎం) యూనిక్ ఐడీని కూడా క్రియేట్ చేస్తున్నామన్నారు. 25 నెలల్లో 19 డయాలసిస్ సెంటర్లను మంజూరు చేశామని మరో ప్రశ్నకు సమాధానంగా మంత్రి చెప్పారు.
పిహెచ్సీల్లో డయాలసిస్ సెంటర్లు లేవని, సిహెచ్సీల్లోనే ఉన్నాయని మంత్రి సభకు వివరించారు.

# నిందితుడిని ఎట్టిపరిస్థితుల్లోనూ వదిలిపెట్టం

(మొదటి పేజీ తరువాయి)
కులవర్ధన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. గతంలోనూ స్థానిక మహిళలతో అతడు అసభ్యంగా ప్రవర్తించినట్లు ఆరోపణలు ఉన్నాయి. మదనపల్లె ఒకటో పట్టణ పోలీసులు అక్కడికి చేరుకుని విచారణ చేపట్టారు. దీనిపై తాజాగా సీఎం చంద్రబాబు స్పందించి ఆగ్రహం వ్యక్తం చేశారు.




# 20న, తెనాలిలో... వైఎస్. షర్మిల పాదయాత్ర బహిరంగసభ

**● జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు యన్నం సుధీర్**

**తెనాలి(జర్నలిస్ట్ ఫైల్):** రైతు కూలీలకు హక్కుగా నాటి యూపీఏ ప్రభుత్వం తీసుకు వచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని, నేటి ఎన్డీఏ ప్రభుత్వం తూట్లు పొడవడాన్నినిరసిస్తూ దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న, ఉపాదిహామీపథక పరిరక్షణ పాదయాత్రలో భాగంగా రాష్ట్రంలో పాదయాత్ర చేపట్టిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల పాదయాత్ర కు రైతులు, రైతు కూలీలు ప్రజలు అండగా నిలిచి పాదయాత్రను జయప్రదం చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యన్నం సుధీర్ పేర్కొన్నారు. స్థానిక మారీస్ పేటలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం పార్టీ తెనాలి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ చందు సాంబశివుడు అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



యన్నం సుధీర్ మాట్లాడుతు జాతీయ ఉపాధి హామీ పథకం పరిరక్షణ యాత్రలో భాగంగా, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల ఈనెల 20వ తెనాలిలో పాదయాత్ర నిర్వహిస్తారని, అనంతరం మార్కెట్ సెంటర్లో బహిరంగ సభ ఉంటుందని వివరించారు. తెనాలి నియోజకవర్గ ఇంచార్జ్ చందు.సాంబశివుడు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రక్షించాలని, కేంద్రంలోని బీజేపీ తెచ్చిన కొత్త చట్టానికి వ్యతిరేకిస్తు, కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు అనంత పురంలో, వైఎస్ షర్మిల మొదలుపెట్టిన పాదయాత్ర 20న, తెనాలి చేరుతుందన్నారు. బీజేపీ అమలు చేసే పథకం ద్వారా రైతాంగానికి ఎక్కువ నష్టం జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు వామ పక్షాల సహకారంతో ఉపాధి హామీ పథకం చట్టం ద్వారా పేద ప్రజలకు పని కల్పించారని, ఆ పథకానికి తూట్లు పొడిచే విధానాన్ని అందరు వ్యతిరేకించాలని అన్నారు. నరేగా ఉపాధి హామీ పథకం గ్రామీణ ప్రాంత ప్రజలకు హక్కుగా భద్రత ఇవ్వటం జరిగిందని గుర్తు చేశారు. సమావేశంలో గుంటూరు టౌన్ అధ్యక్షులు ఖలీల్, కార్యదర్శి యన్నంశెట్టి శివరామకృష్ణ ప్రసాద్,తెనాలి టౌన్ అధ్యక్షులు పొన్నూరు శశిధర్,పార్టీ ఉపాధ్యక్షులు ద్వారకా శ్రీనివాస్, పెనుగొండ శివకుమార్, భీమా రమేష్, కె. కోటేశ్వరరావు, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మదనపల్లి బాధితురాలి కుటుంబాన్ని పరామర్శించిన హోంమంత్రి

(మొదటి పేజీ తరువాయి)
అతడిని నడిరోడ్డుపైనే చంపేసి, సరైన న్యాయం చేస్తామంటూ రోడ్డుపై ఆందోళనకు దిగారు. దీంతో మదనపల్లిలో ఉద్రిక్తవాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో ఏపీ హోంమంత్రి అనిత బాధితురాలి కుటుంబ సభ్యులతో ఫోన్ లో మాట్లాడారు. నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేసి జైలుకు పంపిస్తామని, చట్టప్రకారం శిక్ష పడేలా చూస్తామని అన్నారు. తక్షణమే అతడికి శిక్ష పడేలా చూస్తామని బెయిల్ రాకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ ఘటన రాష్ట్రంలో సంచలనంగా మారడంతో నిందితుడిని ఉరి తీయాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి.



## జెఇఇ మెయిన్స్ విజేతలకు అభినందనలు



తెనాలి(జర్నలిస్ట్ ఫైల్): రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయి పోటీ పరీక్షలలో వివేక విద్యార్థులు ప్రతిభావంతులుగా రాణిస్తు ప్రతీ ఏటా సరికొత్త అధ్యాయాన్ని ఆవిష్కరిస్తున్నారని ఈ విజయాల వెనుక నిర్విరామ కృషి ఉందని జెఇఇ మైయిన్స్ లొ మెరిట్ మార్కులు సాధించిన ఎన్.సంపత్ కుమార్ అభినందన కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్ రావిపాటి వీరనారాయణ పేర్కొన్నారు. స్థానిక నాజర్ పేటలోని వివేక విద్యాసంస్థలో మంగళవారం జెఇఇ మెయిన్స్ లొ, 97.5 శాతం పర్సంటేజ్ సాధించడంతో పాటు, ఎన్ఐటి లొ, అడ్మీషన్లు పొంది జెఇఇ అడ్వాన్ పరీక్షకు అర్హత సాధించిన ఎన్. సంపత్ కుమార్, 91.3, పర్సంట్ సాధించిన సుహాన, 90.95 పర్సెట్ తెచ్చుకున్న జి. అవినాష్‌తొపాటు, మరో 20 జెఇఇ అడ్వాన్స్ పరీక్షకు అర్హత సాధించిన వారిని విద్యాసంస్థ యాజమాన్యం అభినందలతొ విజేతలను సత్కరించింది. ఈసందర్భంగా విద్యాసంస్థల డైరెక్టర్ రావిపాటి వీరనారాయణ మాట్లాడుతు జెఇఇ మెయిన్స్ ద్వారా విద్యాసంస్థకు గుర్తింపు తెచ్చిన విజేతలందరు, గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చిన వారని, వారి లక్ష్యం నెవేర్చుకునేందుకు కష్టమైనా ఇష్టంగా చదివిని లక్ష్యాన్ని చేరుకున్నారని అన్నారు. జెఇఇ మైయిన్స్, జెఇఇ అడ్వాన్స్ కోర్సులకు స్పెషల్ టీచింగ్ స్టాఫ్ ను, ఏర్పాటు చేయడం విజయాలకు ఓ కారణం అన్నారు. విద్యార్థుల పట్టుదల, కృషి, శ్రమ ఎంతొ అభినందనీయమన్నారు. ఈసందర్భంగా విజేతలను దుశ్శాలువతో సత్కరించి, షీల్డులను అందజేశారు. కార్యక్రమంలో విద్యా సంస్థల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ రామరాజు, ధీరేంద్ర చౌదరి, మహేష్ అగర్వాల్, ఐఐటీ డీన్ ఎం శ్రీనివాసరావు, సీఈఓ ఉదయ్ కిరణ్ కోఆర్డినేటర్ ఎన్ సునీల్ కుమార్, మురళీ, రాంబాబు తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## సదర్ ల్యాండ్ సంస్థలో... 50మంది, ఎఎస్ఎన్ డిగ్రీ విద్యార్థులకు ఉద్యోగాలు



● విద్యాసంస్థల చైర్మన్ మాజీ ఎమ్మెల్యే ఎ.శివకుమార్

తెనాలి(జర్నలిస్ట్ ఫైల్): డిగ్రీ విద్య పూర్తి చేసుకున్న విద్యార్థి ఉద్యోగ అవకాశం తో బయటకు వెళ్లాలన్నదే ఏఎస్ఎన్ డిగ్రీ కళాశాల లక్ష్యమని, ఆ లక్ష్యసాధనకు అనుగుణంగా డిగ్రీ కోర్సులతో పాటు, స్కిల్ డెవలప్మెంట్ అంశాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రముఖ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకునే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామనేందుకు, వారు సాధిస్తున్న ఉద్యోగ అవకాశాలే నిదర్శనం అని ఏఎస్ఎన్ విద్యాసంస్థల చైర్మన్, మాజీ ఎమ్మెల్యే అన్నా బత్తుని శివకుమార్ పేర్కొన్నారు. స్థానిక ప్రకాశం రోడ్ లోని ఏఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో విద్యాసంస్థల చైర్మన్ అన్నాబత్తుని శివకుమార్ మాట్లాడుతూ ఉద్యోగ అవకాశాల పరంపరలో భాగంగా, తమ సంస్థ ఫైనల్ ఇయ్యర్ డిగ్రీ విద్యార్థులు 50 మంది, ప్రముఖ మల్టీ నేషనల్ కంపెనీ సదర్ ల్యాండ్ సంస్థలొ ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకోవడం సంస్థకు గర్వకారణం అన్నారు. పూర్తిగా వర్చువల్ విధానంలో జరిగిన ఈ ఎంపికలొ, అత్యంత ప్రతిభ కనబరచి ఉద్యోగ అవకాశాలకు ఎంపిక కావడం వెనుక, ప్రిన్సిపాల్ డాక్టర్ కొలసాని రాంచంద్ కృషి, యాజమాన్యంగా తమ ప్రోత్సాహం ఉన్నాయన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ కొలసాని రాంచంద్ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో వివిధ రంగాలకు చెందిన ప్రముఖ కంపెనీలతో సత్సంబంధాలు ఏర్పరచుకొని, నిరంతరం, ఆయా కంపెనీల అవసరాలకు తగ్గట్టుగా, తమ సంస్థ డిగ్రీ విద్యార్థులకు, నైపుణ్యం పెంపొందించే కోర్సులను చేరువచేస్తున్నామని అన్నారు. ఎంపికైన విద్యార్థులకు సంవత్సరానికి 2.7 లక్షల వేతనంతో మొదలై, వారిలోని ప్రతిభ, రాణింపుకు అనుగుణంగా సంవత్సరానికి నాలుగు లక్షల వరకు ప్యాకేజీ పెరిగే అవకాశం ఉందన్నారు. అనంతరం విజేతలైన విద్యార్థులను కళాశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించింది. ఈ కార్యక్రమంలో విజేతలైన విద్యార్థులు కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## వేసవి నీటి ఎద్దడి ఎక్కడా తలెత్తరాదు



ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్): జిల్లాలో ఎక్కడా వేసవి నీటి ఎద్దడి తలెత్తరాదని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. జిల్లా నీరు, పారిశుధ్య కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లడుతూ వేసవి నీటి ఎద్దడి లేకుండా పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవాలన్నారు. స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్లాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీ వారీగా నిధుల లభ్యత నివేదిక సమర్పించాలని ఆదేశించారు. గత ఏడాది అంతకంటే ముందు సంవత్సరాలలో జిల్లాలో ఏ మండలాలు, గ్రామాల్లో తాగు నీటి సమస్య వచ్చిందో పరిశీలించి ప్రస్తుతం ఉన్న పరిస్థితిని గమనించాలని అన్నారు. తాగు నీటి ఎద్దడి గ్రామాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. బోరు బావులు మరమ్మతులు 24 గంటల్లో పూర్తి చేయుటకు అవసరమైన విడి భాగాలు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. తాడికొండ, మేడికొండూరు తదితర మండలాల నుండి తాగు నీటిపై తరచూ పిర్యాదులు అందుతున్నాయని వాటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వేసవిలో తాగు నీటి సమస్యపై పిర్యాదులు స్వీకరించుటకు ప్రత్యేక కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసి ఫోన్ ద్వారా సమాచారం అందిన వెంటనే పరిష్కారం చేయాలని అన్నారు. జిల్లాలో మంజూరైన వ్యక్తిగత మరుగుదొడ్లు, సామాజిక మరుగుదొడ్లు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల్లో మంజురైన తాగు నీటి సౌకర్యాలను కూడా పూర్తి చేయాలని చెప్పారు. 85 అంగన్వాడీలలో ఇంకా పనులు ప్రారంభం కాకపోవడం పట్ల ప్రశ్నించారు. గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీర్ కె.కళ్యాణ చక్రవర్తి మాట్లాడుతూ వ్యక్తిగత మరుగుదొడ్లు, సామాజిక మరుగుదొడ్లు మార్చి నాటికి పూర్తి చేయుటకు అన్ని చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లాలో 155 గ్రామాల్లో ఓ.డి.ఎఫ్ ప్లస్ పనులు పూర్తి చేశామన్నారు. జిల్లాలో 113 స్లో సాండ్ ఫిల్టర్ ల మరమ్మతులకు రూ.13.81 కోట్లు అవసరమని చెప్పారు. 34 స్లో సాండ్ ఫిల్టర్ పనులను రూ.2.67 కోట్ల అంచనా వ్యయంతో ప్రారంభించామని అందులో 26 పూర్తి అయ్యాయని తెలిపారు. వేసవి తాగు నీటి ఎద్దడి లేకుండా చర్యలలో భాగంగా 47 శాతం గ్రామాల్లో సర్వే పూర్తి చేశామన్నారు.

ఈ సమావేశంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ పి ప్రసూన, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ ఎం.పద్మావతి, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వి.విజయ లక్ష్మి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.శంకర్, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి జి.శ్రీనివాస్, భూగర్భ జలవనరులు శాఖ ఉప సంచాలకులు వి.వందనం తదితరులు పాల్గొన్నారు.

# 'ఆరెంజ్ ఎకానమీ'ని అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం

● ఏపీ సాంస్కృతిక పునరుజ్జీవనానికి బాటలు వేద్దాం

● సాంస్కృతిక శాఖపై జరిగిన సమీక్ష సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్ పిలుపు



విజయవాడ(జర్నలిస్ట్ ఫైల్) : సాంస్కృతిక, పర్యాటక, ఫిల్మ్ టూరిజం విభాగాలను సమన్వయం చేస్తూ "ఆరెంజ్ ఎకానమీ"ని అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. జూన్ లేదా జూలై మాసాల్లో దీనిపై ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహిద్దామన్నారు . "ఆరెంజ్ రెవల్యూషన్" ద్వారా రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్‌ను పెంచాలని పిలుపునిచ్చారు. మంగళవారం విజయవాడ దుర్గాపురంలోని ఘంటసాల ప్రభుత్వ సంగీత కళాశాలలో శాఖాపరమైన అంశాలపై సాంస్కృతిక శాఖ అధికారులతో సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో కవులు, కళాకారులకు అత్యున్నత గౌరవం దక్కుతుంది. సాంస్కృతిక శాఖ 365 రోజులు క్రియాశీలంగా పని చేస్తూ, కళాకారుల సంక్షేమానికి కట్టుబడి ఉంటుంది. ప్రతి వారం దేవాలయాల్లో, హ్యాపీ సండే వంటి వేదికల్లో స్థానిక కళాకారులకు ప్రదర్శన ఇచ్చే అవకాశం కల్పిస్తామని సాంస్కృతిక శాఖ అధికారులకు హామీ ఇచ్చారు.. కళలను కేవలం ప్రదర్శనలుగా కాకుండా, ఒక సుస్థిర ఆర్థిక వనరుగా మార్చాలని సూచించారు..వచ్చే ఉగాది పురస్కారాల ఎంపికలో ఎటువంటి సిఫార్సులకు తావులేకుండా, క్షేత్రస్థాయిలో నిజమైన ప్రతిభ ఉన్న కళాకారులను గుర్తించి సత్కరించాలని మంత్రి దుర్గేష్ అధికారులను ఆదేశించారు. త్వరలోనే నామినేషన్ల పరిశీలన పూర్తి చేసి తుది జాబితాను ప్రకటించాలని ఆదేశించారు.

కూచిపూడి నృత్య ఉపాధ్యాయుల పథకం పునరుద్ధరణ చేయాలని అధికారులు కోరగా రాష్ట్ర వారసత్వ సంపదైన కూచిపూడి నృత్యాన్ని అట్టడుగు వర్గాలకు చేరవేయడమే లక్ష్యంగా గతంలో అమలు చేసిన 190 మంది కూచిపూడి నృత్య ఉపాధ్యాయుల పథకాన్ని పునరుద్ధరించే అంశాన్ని పరిశీలిస్తామన్నారు..2019లో నిలిపివేసిన ఈ పథకం వల్ల వేలాది మంది విద్యార్థులు నష్టపోయారని, దీన్ని పునరుద్ధరించడం ద్వారా కళాకారులకు ఉపాధి దొరకడమే కాకుండా, ఆంధ్రప్రదేశ్ శాస్త్రీయ నృత్య వైభవం ప్రపంచవ్యాప్తం అవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కళాకారులందరికీ ఐడి కార్డ్స్ ఇవ్వాలని కోరగా మంత్రి దుర్గేష్ సానుకూలంగా స్పందించారు.

తెలుగు వారి సొంతమైన పద్యనాటకానికి ప్రత్యేక శిక్షణ ఇచ్చేలా ఒక కోర్సును రూపొందించాలని మంత్రి కందుల దుర్గేష్ అధికారులను ఆదేశించారు. ఉగాది నుండి వారంలో మూడు రోజుల పాటు అతిథి ఉపాధ్యాయులతో క్లాసులు నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా నాటక పరిషత్తులకు ప్రత్యేక గ్రాంట్లు కేటాయించే విషయంపై చర్చించారు. రాజమండ్రిలో నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా బ్రాంచి ఏర్పాటుకు కేంద్ర మంత్రి గజేంద్ర సింగ్ శేఖవత్ గారు సుముఖత వ్యక్తం చేసినట్లు మంత్రి దుర్గేష్ వెల్లడించారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కోసం బడ్జెట్ విషయమై అధికారులు అడిగారు.. అదే విధంగా సౌత్ కల్చర్ జోన్ కి పెండింగ్ ఉన్న రూ. 3 కోట్ల 64 లక్షల నిధులపై చర్చించారు.. కర్నూలు, గుంటూరు, నెల్లూరు జిల్లాల్లో ప్రైవేట్ భవనాల్లో నడుస్తున్న సంగీత కళాశాలలకు ప్రభుత్వ భవనాలు కేటాయించాలని, ప్రతి జిల్లాకు ఒక మ్యూజిక్ కాలేజీ ఉండాలని చర్చించారు. ఈ సందర్భంగా కోనసీమ ప్రభల తీర్థానికి అధికారిక గుర్తింపు వచ్చేందుకు కృషిచేసిన అధికారులను అభినందిస్తూ, వచ్చే ఏడాది మరింత వైభవంగా నిర్వహించాలని నిర్ణయించారు. గిరిజన ప్రాంతాల్లో వారి సంస్కృతిని ప్రతిబింబించేలా ప్రత్యేకంగా 'గిరిజన ఉత్సవ్' నిర్వహించాలని మంత్రి దుర్గేష్ అధికారులను ఆదేశించారు. రాబోయే గోదావరి, కృష్ణా పుష్కరాల్లో సాంస్కృతిక శాఖ క్రియాశీలక పాత్రపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తో చర్చించనున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో అంతరించిపోయిన కళలు, సాంస్కృతిక రంగాలకు పునర్ వైభవం కల్పించి, కళాకారులను గౌరవంగా సత్కరించి రాష్ట్ర సాంస్కృతిక రంగానికి పునర్జీవం కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ అధికారులతో అన్నారు. అంతకుముందు మంత్రి కందుల దుర్గేష్ ఘంటసాల సంగీత కళాశాలలోని తరగతి గదులను సందర్శించి, విద్యార్థులతో ముచ్చటించి బోధనా తీరును స్వయంగా అడిగి తెలుసుకున్నారు.

ఈ సమావేశంలో సాంస్కృతిక శాఖ డైరెక్టర్ రేగడి మల్లికార్జున రావు, నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాల కృష్ణ, సృజనాత్మక, సాంస్కృతిక సమితి చైర్ పర్సన్ పొడపాటి తేజస్వి, జానపద కళల అకాడమీ చైర్మన్ వంపూరు గంగులయ్య, మేనేజర్ శ్రీనివాస్ మరియు ఇతర శాఖాపరమైన సిబ్బంది పాల్గొన్నారు.

# గుంటూరు ట్రాఫిక్‌పై ఎస్పీ క్షేత్ర పరిశీలన

● బైక్‌పై నగరమంతా పర్యటన - రద్దీ పాయింట్లపై దృష్టి



గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్): నగరంలో ట్రాఫిక్ సమస్యలు రోజురోజుకీ పెరుగుతున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ బైక్‌పై స్వయంగా పర్యటించి క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించారు. నిర్మాణ పనుల కారణంగా ముఖ్యంగా శంకర్ విలాస్ ప్రాంతం చుట్టూ వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై వచ్చిన ఫిర్యాదుల మేరకు ఈ తనిఖీలు నిర్వహించారు.

ఈ సందర్భంగా కంకరగుంట అండర్‌పాస్, గుజ్జనగుండ్ల సెంటర్, కోరిటపాడు రోడ్, ఎన్‌టీఆర్ స్టేడియం సర్కిల్, లక్ష్మీపురం మెయిన్ రోడ్, మదర్ థెరిస్సా సెంటర్, లాడ్జ్ సెంటర్, శ్రీనగర్ రోడ్, మూడు వంతెనల అండర్‌పాస్, కొత్తపేట శివాలయం జంక్షన్, గుంట గ్రౌండ్, ఆర్టీసీ బస్టాండ్, బీఆర్ స్టేడియం సర్కిల్, హిమని సెంటర్, ఎమ్‌టిబి సెంటర్, ఉమెన్ కాలేజ్ సెంటర్, నాజ్ సెంటర్, రైల్వే స్టేషన్, కోర్ట్ రోడ్, నగరంపాలెం ఎస్‌బీఐ, జిల్లా పోలీస్ కార్యాలయం తదితర ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాలు, సిగ్నల్ పాయింట్లను పరిశీలించారు.

ట్రాఫిక్ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో అదనపు సిబ్బందిని నియమించాలని, డైవర్షన్లను సమర్థంగా అమలు చేయాలని సూచించారు. రోడ్లపై ఆక్రమణలను మున్సిపల్ శాఖ సహకారంతో తొలగించాలని, వ్యాపార సముదాయాల ముందు వాహనాలు నిలపకుండా కౌన్సెలింగ్ ద్వారా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఆర్టీసీ బస్టాండ్ పరిసరాల్లో ప్రైవేట్ బస్సులు, ఆటోలు ఎక్కడపడితే అక్కడ ఆగకుండా నిర్ణీత పార్కింగ్ ప్రదేశాలను కేటాయించాలని, ట్రావెల్ బస్సులకు ప్రత్యేక బస్టాప్‌లు ఏర్పాటు చేయాలని తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే జరిమానాలు విధించాలని స్పష్టం చేశారు.

ట్రాఫిక్ విధుల్లో ఉన్న సిబ్బంది సమయానికి విధి స్థలాలకు చేరుకోవాలని, ఎక్కడైనా రద్దీ తలెత్తితే వెంటనే స్పందించాలని ఆదేశించారు. వాహనదారులు రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని, పోలీసులకు సహకరించాలని సూచించారు.

నగర ట్రాఫిక్ డీఎస్పీ బెల్లం శ్రీనివాస్, ఈస్ట్ ట్రాఫిక్ సీఐ అశోక్, వెస్ట్ ట్రాఫిక్ సీఐ సింగయ్యలు పరిస్థితులపై వివరాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ డీఎస్పీ అబ్దుల్ అజీజ్, ఎస్‌బీ డీఎస్పీ శ్రీనివాసులు, ఎస్‌బీ సీఐ అలహరి శ్రీనివాస్, కొత్తపేట సీఐ వీరయ్యతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# విజ్ఞాన్స్ యూనివర్సిటీ విద్యార్థికి పీహెచ్‌డీ



ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్): చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ అప్లైడ్ సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజిక్స్ విభాగానికి చెందిన సూరగాని సురేష్ అనే విద్యార్థికి తమ యూనివర్సిటీ ఫిజిక్స్ విభాగంలో మంగళవారం పీహెచ్‌డీ పట్టా అందించిందని ఇంచార్జి వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ " స్టడీ ఆఫ్ స్ట్రక్చరల్, థర్మల్, ఆప్టికల్, మెకానికల్ అండ్ ఎలక్ట్రికల్ క్యారక్టెరిస్టిక్స్ ఆఫ్ ఎల్ఐ2వో–జీఈవో2–ఎస్ఐవో2 గ్లాస్ సిరామిక్స్ – ఫీసిబుల్ డైఎలక్ట్రిక్ మెటీరియల్స్" అనే అంశంపై విద్యార్థి పరిశోధన చేశారని తెలియజేశారు. ఈ విద్యార్థికి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజిక్స్ విభాగానికి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ చేరెడ్డి తిరుపతయ్య గైడ్‌గా వ్యవహరించారని పేర్కొన్నారు.

ఈ పరిశోధనలో అభివృద్ధి చేసిన గ్లాస్ సిరామిక్ పదార్థాలు ఆధునిక డైఎలక్ట్రిక్ మెటీరియల్స్‌గా, సాలిడ్ స్టేట్ ఎలక్ట్రోలైట్స్‌గా ఉపయోగపడే విశేష సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా ఎలక్ట్రానిక్స్, వైర్‌లెస్ కమ్యూనికేషన్, హై ఫ్రీక్వెన్సీ సర్క్యూట్లు, నెక్స్ట్ జనరేషన్ బ్యాటరీల తయారీలో వీటి వినియోగానికి విస్తృత అవకాశాలు ఉన్నాయని వివరించారు. సంప్రదాయ సిరామిక్ పదార్థాలతో పోలిస్తే మెరుగైన సమానత్వం (యూనిఫార్మిటీ), స్థిరమైన పనితీరు వీటి ప్రత్యేకతలని పేర్కొన్నారు. అలాగే తయారీ ప్రక్రియ సులభంగా ఉండటం వలన పారిశ్రామిక స్థాయిలో వినియోగానికి అనుకూలమని తెలిపారు. ఈ లక్షణాల వలన భవిష్యత్ ఎలక్ట్రానిక్ పరికరాలు, అధిక ఫ్రీక్వెన్సీ కమ్యూనికేషన్ వ్యవస్థలు, ఎనర్జీ స్టోరేజ్ టెక్నాలజీల అభివృద్ధికి ఈ పరిశోధన దోహదపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

ప్రస్తుతం ఈయన గుంటూరులోని విజ్ఞాన్స్ నిరుల ఇంజినీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్నారని తెలియజేసారు. డాక్టరేట్ పొందిన సూరగాని సురేష్‌ను విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, వర్సిటీ ఇంచార్జి వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పీఎంవీ రావు, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపకులు అభినందించారు.

# సింగపూర్ వర్శిటీతో ఎన్టీఆర్ ఆరోగ్య వర్శిటీ త్వరలో ఒప్పందం

● డీఎంఐడీసీ సాపనలో భాగంగా నిర్ణయం

● 'రోడ్డు మ్యాప్' తయారీకి అధికారుల చర్యలు

● 'అవేర్'తో అనుసంధానం కూడా..



అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) : విజయవాడలోని ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం కేంద్రంగా డీసిజ్ మోడలింగ్ అండ్ డెసిషన్ ఇంటెలిజెన్స్ సెంటర్ (డీఎంఐడీసీ) స్థాపించేందుకు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ ఉపక్రమించింది. రాష్ట్ర ప్రభుత్వం, గేట్సు ఫౌండేషన్ మధ్య వ్యూహ్యాత్మక భాగస్వామ్యంతో ఆరోగ్య రంగంలో ఏఐ సాయంతో విప్లవాత్మక మార్పులు తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమైంది. అమరావతికి బిల్ గేట్స్ రాక సందర్భంగా సీఎం చంద్రబాబు చేసిన ప్రకటన అమలుపై రాష్ట్ర మంత్రి సత్యకుమార్ ఉన్నతాధికారులతో చర్చించారు. తదుపరి చర్యలో భాగంగా వెంటనే రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ ఎన్టీఆర్ విశ్వవిద్యాలయం ఉపకులపతి చంద్రశేఖర్, రీసెర్చి అండ్ డెవలప్మెంటు డైరెక్టర్ సూర్యప్రభ, రిజిస్ట్రార్ సాయిసుధీర్, రాష్ట్ర ప్రజారోగ్య శాఖ అదనపు, సంయుక్త సంచాలకులు సుబ్రహ్మణ్యేశ్వరి, మల్లీశ్వరిలతో సచివాలయంలో మంగళవారం ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. ఇందులో డీఎంఐడీసీ ఏర్పాటు ఎలా ఉండాలి? నియామకాలు ఎలా చేపట్టాలి? కార్యకలాపాలు ఎలా ఉండాలి? ఇతర చర్యలు ఎలా ఉండాలన్న దానిపై ప్రధానంగా చర్చించారు.

**పబ్లిక్ హెల్త్ కోర్సు ప్రారంభం?! :** ప్రాథమికంగా నిర్ణయించిన ప్రకారం..సింగపూరులోని నేషనల్ యూనివర్సిటీలో ఉన్న 'పబ్లిక్ హెల్త్' డిపార్టుమెంటుతో ఎన్టీఆర్ వర్శిటీ ఒప్పందం చేసుకుంటుంది. ఇప్పటికే సింగపూర్ వర్శిటీలోని 'పబ్లిక్ హెల్త్' డిపార్టుమెంటుతో గేట్స్ ఫౌండేషన్ ఒప్పందాన్ని చేసుకుంది. ఈ క్రమంలో ఎన్టీఆర్ ఆరోగ్య వర్శిటీ కూడా ఒప్పందం చేసుకోనుంది. దీనివల్ల సాంకేతిక సాయం సింగపూర్ వర్శిటీ నుంచి లభిస్తుంది. డీఎంఐడీసీ సాపనలో భాగంగా ఆరోగ్య రంగంలో వివిధ విభాగాల నిపుణుల నియామకాలు జరగనున్నాయి. రాష్ట్రంలోని ఆసుపత్రులకు ఎటువంటి కేసులు వస్తున్నాయన్న సమాచారం డీఎండీసికి ఎప్పటికప్పుడు వచ్చేలా చర్యలు తీసుకుంటారు. ఇందులో కమ్యూనికబుల్స్, నాన్-కమ్యూనికబుల్స్ డీసిజెన్, ఇతర వ్యాధుల సమాచారం డీఎంఐడీసీ ద్వారా ప్రభుత్వానికి వెళుతుంది. భవిష్యత్లో క్రమంగా మాతా, శిశు సంరక్షణ, ఇతర కేటగిరిలోనూ డీఎంఐడీసీ ద్వారా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ప్రిడక్షన్, ప్రివెన్షన్, యాక్షన్ ప్రతిపాదికన డీఎంఐడీసీ ద్వారా వైద్య ఆరోగ్య, ఇతర శాఖలకు సమాచారం వెళ్తుంది. ఆరోగ్య వర్శిటీ ద్వారా 'మాస్టర్స్ ఇన్ పబ్లిక్ హెల్త్'లో రెండేళ్ల వ్యవధి కలిగిన కోర్సును ప్రారంభించడంపైనా సమావేశంలో చర్చించారు.

ఇప్పటికే సీజినల్ డీసిజెస్ను రియల్ టైములో పర్యవేక్షించి వ్యాధులు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవడానికి రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్)లోని 'అవేర్' (అడ్వాన్స్ వార్నింగ్ అడ్వైజరీ ఫర్ రిసిలియెంటు ఎకో సిస్టమ్) సేవలను వైద్య ఆరోగ్య శాఖ వినియోగించుకునే చర్యలు తుది దశకు చేరుకున్నాయి. అవేర్ సాంకేతికను డీఎంఐడీసీకి అనుసంధానం చేస్తారు. అంతేకాకుండా..ఉన్నత సాయిలో డీఎంఐడీసీకి అనుగుణంగా పలు కమిటీలు ఏర్పడతాయి,

## ఆర్వోబీ నిర్మాణ పనులు నిర్దేశిత కాల పరిమితిలో పూర్తి చేయాలి



● కాంట్రాక్టర్లను ఆదేశించిన కలెక్టర్

ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్): శంకర్ విలాస్ రైల్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులు నిర్దేశిత కాల పరిమితిలో పూర్తి అయ్యేలా నిర్మాణ కాంట్రాక్ట్ ఏజెన్సీ ని సమన్వయం చేసుకుంటూ ఆర్ అండ్ బి, నగరపాల సంస్థ అధికారులు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఆదేశించారు.

మంగళవారం శంకర్ విలాస్ ఆర్వోబి నిర్మాణ పనులను, ఏటుకూరు రోడ్ లోని కంపోస్ట్ యార్డు ను జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా, నగరపాలక సంస్థ కమిషనర్ మయూర్ అశోక్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లర్ల నిర్మాణం, డ్రైనేజీ ల నిర్మాణం తదితర ఇతర నిర్మాణాలు ప్లానింగ్ లో నిర్దేశించిన సమయానికి పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని నిర్మాణ ఏజెన్సీకి సూచించారు. వర్షాకాలంలో ఇబ్బందులు లేకుండా మే నెల చివరి నాటికి బ్రిడ్జికి ఇరువైపులా డ్రైనేజీల నిర్మాణం పూర్తి చేయాలన్నారు. నిర్మాణ ప్రాంతంలో అడ్డంగా ఉన్న విద్యుత్ పోల్స్ ను పక్కకు తరలించాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. నిర్మాణ ఏజెన్సీకి పనులు సజావుగా నిర్వహించుకునేలా ఆర్ అండ్ బి నగరపాలక సంస్థ అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఏటుకూరు రోడ్ లోని కంపోస్ట్ యార్డు లో ఎంఆర్ఎఫ్, విండ్రో, వర్మి కంపోస్ట్ యూనిట్స్, వేస్ట్ రీ సైక్లింగ్ పాయింట్స్, నిర్మాణంలోని గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ (జిటిఎస్) లను పరిశీలించారు. నగరంలో ఉత్పత్తి అయ్యే వ్యర్థాలతో ఏటుకూరు పాయింట్ లో 50 టన్నుల విండ్రో, 35 టన్నుల వర్మి కంపోస్ట్ ని తయారు చేస్తున్నామని, వీటి సామర్థ్యాలను పెంచుకోవడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు, వచ్చిన ఎరువును కిచెన్ గార్డెన్ నిర్వహకులు, జిఎంసి పార్క్ లు, డివైడర్లపై మొక్కలుకు వేస్తున్నామని కమిషనర్ కె.మయూర్ అశోక్ జిల్లా కలెక్టర్ కు తెలిపారు. 10 టన్నుల సామర్థ్యం కల్గిన మెటీరియల్ రికవరీ ఫెసిలిటి కేంద్రం (ఎంఆర్ఎఫ్) ద్వారా ప్లాస్టిక్ ని రీ సైక్లింగ్ చేస్తున్నామని, గార్బేజ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ నిర్మాణం పనులు త్వరలోనే పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురానున్నామని కలెక్టర్ కు వివరించారు. వ్యర్థాల నుండి ఎరువు తయారీని మరింతగా పెంచాలన్నారు. ప్రతి రోజు వచ్చే వ్యర్ధాలను సమర్ధవంతంగా నిర్వహిస్తే పర్యావరణ హితంగా వ్యర్థాల సమస్యను పరిష్కరించవచ్చున్నారు. వ్యర్థాలను తడి, పొడిగా వేరు చేసి తడి చెత్తతో ఎరువు, పొడి చెత్తని రీ సైక్లింగ్ చేయడం బాగుందని చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో కె. శ్రీనివాస రావు, నగర పాలక సంస్థ ఎస్ఈ వెంకటేశ్వరరావు, సిఎంఓహెచ్ డాక్టర్ శాంతి కళ, డిసిపీ సూరజ్ కుమార్, ఏసిపీ రెహ్మాన్, ఈఈలు విష్ణు, వేణు, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ స్పెషలిస్ట్ అనిల్ కుమార్, ఆర్ అండ్ బీ, విద్యుత్, శంకర్ విలాస్ ఆర్వోబి నిర్మాణ పనులు నిర్వహిస్తున్న ఏజెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కమనీయం వీరబ్రహ్మేంద్రుని మహా ప్రసాదం



బ్రహ్మంగారిమఠం (జర్నలిస్ట్ ఫైల్): కాలజ్ఞాన సృష్టికర్త జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి మఠం నందు మహాశివరాత్రి మహోత్సవాలలో 4వ రోజు మంగళవారం జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి వారి మఠం మహా నివేదినా మందిరములో మఠాధిపతులు పూజ శ్రీ శ్రీ శ్రీ వీరధర్మజ వెంకటాద్రి స్వాములవారి ధర్మపత్ని శ్రీ ఉమాదేవి అమ్మగారి చేతులు మీదుగా భక్త జనావళికి మహా ప్రసాదం వితరణ నిర్వహించారు. రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన భక్తులు స్థానిక ప్రజలు భక్తిశ్రద్ధలతో ప్రసాదాన్ని అత్యంత పవిత్రంగా స్వీకరించారు. ఈమహా ప్రసాదం ఉభయ దాతలు కీర్తిశేషులు ధర్మవరం సుందరాచార్యులు జ్ఞాపకార్థం వీరి కుమారులు కీర్తిశేషులు ఐ.వా. దత్తాత్రేయ శర్మ జ్ఞాపకార్థం వీరి భార్య సూర్య కుమారి 3/గూ శ్రీదేవి అమ్మళ్ స్ట్రీట్, సుభాష్ నగర్, క్రోమ్ పేట్, చెన్నై ఉదయం శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారు గజవాహనంపై భక్తులకు దర్శనం ఇచ్చారు. అలాగే రాత్రికి పుష్ప రథోత్సవం పలు సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు.

### జెనిత్ బ్లాక్ ఎడిషన్ విడుదలను

## ప్రకటించిన బ్లెండర్స్ ప్రైడ్

**ముంబాయి, ఫిబ్రవరి 17 (జర్నలిస్ట్ ఫైల్)**




భారతదేశపు ప్రీమియం విస్కీ బ్లెండర్స్ ప్రైడ్, బ్లెండర్స్ ప్రైడ్ జెనిత్ బ్లాక్ ఎడిషన్ విడుదలను ప్రకటించింది. ఒక నిజమైన, విలక్షణమైన అనుభవాన్ని సృష్టించడానికి ఆకర్షణీయమైన నలుపు రంగు అందాన్ని దిగ్గజపు బ్లెండర్స్ ప్రైడ్ బ్లెండ్ తో కలిపిన లిమిటెడ్ ఎడిషన్ ఇది. మెరుగైన విలాసం, విలక్షణతతు ప్రాధాన్యతనిచ్చే ఆకర్షణీయమైన నలుపు రంగు డిజైన్ లో ఉంచిన జెనిత్ బ్లాక్ ఎడిషన్ అర్హత కలిగిన విస్కీ కేవలం ఒక మిలియన్ బాటిల్స్ లభ్యతతో ప్రారంభించబడింది. బ్లాక్ ఇప్పుడు ప్రీమియం విస్కీ కోడ్స్ ను పునర్నిర్వచించే ఒక కొత్త ప్యాకేజింగ్ డిజైన్ రూపొందించడంలో ప్రధానమైన స్థానాన్ని ఆక్రమించిందని పెర్నాడ్ రికార్డ్ ఇండియా సీఎంవో దేబాశ్రీ దాస్ గుప్తా పేర్కొన్నారు.

## సుబ్బన్న శెట్టి మృతికి ఎంఎల్ఏ అమర్ సంతాపం



**వికోట, ఫిబ్రవరి 17 (జర్నలిస్ట్ ఫైల్)**

చిత్తూరు జిల్లా, వికోట మండల మాజీ వైస్ ఎంపీపీ వి. ఎస్. గోపీనాథ్ తండ్రి, టీడీపీ సీనియర్ నాయకులు సుబ్బన్న శెట్టి మృతికి పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి సోమవారం తన సంతాపాన్ని తెలియజేశారు. వి. కోట మండలం కొంగాటం పంచాయతీకి చెందిన సుబ్బన్న శెట్టి వృద్ధాప్య సమస్యతో బాధపడుతూ ఆదివారం మృతి చెందారు. దీంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మండల టిడిపి నేతలతో కలిసి వారి స్వగ్రామమైన కొంగాటంకు వెళ్లి ఆయన భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎంఎపీ గోపీనాథ్ కుటుంబీకులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్త పరిచారు. ఈ సంతాప కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, వీ. కోట మండల నాయకులు పార్టీ మండలాధ్యక్షుడు రాంబాబు , రాష్ట్ర వేర్ హౌసింగ్ డైరెక్టర్ రంగనాథ్, చిత్తూరు జిల్లా భాజపా ప్రధాన కార్యదర్శి కొంగాటం విజయ్ ,మాజీ జడ్పిటిసి కమలాచౌడప్ప, వైస్ సర్పంచ్ అక్మల్, పీఏసీఎస్ చైర్మన్ హరి, కుమార్, చంద్రారెడ్డి, కేశవరెడ్డి, సతీష్, జనార్ధన్, చందు సతీష్ తదితరులు ఉన్నారు.

## వేలంపాటలో 31 లక్షల ఆదాయం

### వికోట సర్పంచ్‌లక్ష్మమ్మ



**వికోట, ఫిబ్రవరి 17 (జర్నలిస్ట్ ఫైల్)**

చిత్తూరు జిల్లా, వి.కోట మేజర్ గ్రామపంచాయతీకి ఆదాయ వనరులకు డివిజనల్ డెవలప్మెంట్ అధికారి కె. సర్పంచ్ పి.యన్ లక్ష్మమ్మ,ఉప ఉప మండల పరిషత్ అధికారి భాస్కర్, వి.కోట మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి నరేష్ ఆధ్వర్యంలో వి.కోట మేజర్ గ్రామపంచాయతీ లో సోమవారం వేలంపాట జరిగాయి. వారపు సంతను మాతిమాభి రూ.3,53,000లకు ,దినసరి కూరగాయల మార్కెట్ ను రాజేంద్ర రూ.6,63000లకు , ప్రైవేటు బస్టాండ్ గేటును విశ్వనాథరెడ్డి రూ.8,40,000లకు, వారపు పశువుల మార్కెట్ జి.ఆర్.అరుణ్ కుమార్ రూ. 4,26,000లకు ,వారపు గొర్రెల, మేకల సంత జి.ఆర్.రజినీకాంత్ రూ.5,51000, కమ్యూనిటీ లెట్రిన్ వెంకటాచలం 2,25000 లక్షలు, జంతువధశాలను ఇరవై వేల రూపాయలు, పాత సామాన్లు ఖాదర్ భాష 42 వేల రూపాయలు, పాత వార్తాపత్రికలు 1050 రూపాయలు పంచాయితీ లో వేలం జరిగింది వి.కోట మేజర్ గ్రామపంచాయతీకి 31,21 050 లక్షల రూపాయలు ఆదాయం పొందినట్లు సర్పంచ్ పి.యన్ లక్ష్మమ్మ , పంచాయతీ కార్యదర్శి నరేష్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల ఉప మండల అధికారి కె. భాస్కర్, వార్డ్ మెంబర్లు,పంచాయతీ సిబ్బంది జహీర్ భాష, సాదిక్ భాష, తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక ప్రపంచానికి కొత్త దారులు చూపిన బిల్ గేట్స్‌కు ఆత్మీయ స్వాగతం



**విజయవాడ, ఫిబ్రవరి 17 (జర్నలిస్ట్ ఫైల్)**

విజయవాడ పటమటలోని చెన్నుపాటి రామకోటయ్య ఇండోర్ స్టేడియంలో జరిగిన కార్యక్రమానికి హాజరైన సందర్భంలో గేట్స్ ఫౌండేషన్ చైర్మన్ బిల్ గేట్స్ ను జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖరబాబు మ ర్యాదపూర్వకంగా కలిశారు. పచ్చని మొక్కను అందించి ఆత్మీయ స్వాగతం పలికారు. స్వాగత కార్యక్రమంలో విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, డీసీపీలు కృష్ణకాంత్ పటేల్, షిరిన్ బేగం తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు బిల్ గేట్స్ అమరావతి పర్యటన సందర్భంగా సచివాలయంలో మంత్రులు, ఉన్నతాధికారులతో కలిసి సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక సమావేశం నిర్వహిం చారు. స్వర్ణాంధ్ర విజన్ 2047, ప్రభుత్వ పాలసీలు, లక్ష్యాలు, కార్యక్రమాలను బిల్‌గేట్స్‌కు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమానికి వర్చువల్‌గా జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి హాజరయ్యారు.

### ఉత్తమ ఉపాధ్యాయుడిగా

## డాక్టరేట్ పొందిన వికోట యువకుడు జయచంద్రారెడ్డి

**వికోట, ఫిబ్రవరి 17 (జర్నలిస్ట్ ఫైల్)**




చిత్తూరు జిల్లా వికోట మండలం ముదరందొడ్డి పంచాయతీ నడమంత్రం గ్రామానికి చెందిన యువకుడికి ప్రసిద్ధ సంస్థ “గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ” ద్వారా గౌరవ డాక్టరేట్ లభించింది. నడమంత్రంలో నివసిస్తున్న రైతు రామ కృష్ణా రెడ్డి కుమారుడైన జయచంద్ర రెడ్డి బెంగళూరులోని జిగాని,ఆనేకల్, చందాపురాలలో అనేక విద్యాసంస్థలలో విద్యార్థులకు విశేష విద్యాసేవలు అందించాడు. ఎం ఎస్సీ , ఎం ఎడ్ , ఎంబీఏ చదివి 22 సంవత్సరాలుగా వివేకానంద కేంద్రీయ విద్యాలయ, నవోదయ విద్యాలయ , బృందావన గ్రూపు విద్యాసంస్థల్లో , బెంగళూరు కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ లలో అద్భుత పనితీరు ప్రదర్శిస్తూ పలువురు మన్ననలు అందుకుంటున్నాడు. ఈ క్రమంలో తాలూకా అన్ఎడెడ్ స్కూల్ యూనియన్ వారిచే బెస్ట్ అవుట్స్టాండింగ్ ఫెసిలిటేటర్ (కే ఏ ఎం ఎస్ సంస్థ) అవార్డు ,బెస్ట్ లెక్చరర్, వివేకానంద అకడమిక్ ఎకలెన్స్ అవార్డులను పొందాడు. అమెరికాలోని డాల్వేర్ లో రిజిస్టర్ కాబడి, భారత యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ వరిచ్చే గుర్తింపు పొంది వేలాదిమందికి సేవా దృక్పథంతో ఉచిత ఆన్లైన్ కోచింగ్ అందిస్తున్న గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ సమాజంలో అన్ని రంగాల్లో విశిస్టేవలు చేస్తున్న వారికి గౌరవ డాక్టరేట్ తో సత్కరించడం అనేక సంవత్సరాలుగా జరుగుతోంది. ఈ క్రమంలో చెన్నై మైలాపూర్లోని భారతీయ విద్యాభవన్ లో ఆదివారం జరిగిన డాక్టరేట్ ప్రదానోత్సవ కార్యక్రమంలో జయచంద్ర రెడ్డికి డాక్టరేట్ల ప్రధానోత్సవ కార్యక్రమంలో విద్యా విభాగంలో డాక్టరేట్ లభించింది.ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ఫౌండర్ మాన్యుయెల్ , వైస్ ఛాన్సలర్ వెంకటేశన్, ఐఏఎస్ -తమిళనాడు మాజీ ప్రిన్సిపాల్ సెక్రటరీ సంపత్ కుమార్ , కడప జిల్లా మెజిస్ట్రేట్ పసుపులేటి శంకర్ , మిసెస్ ఇండియా- ఫిట్నెస్ కోచ్ జయమహేష్ , చెన్నై సిటీ పోలీస్ కమీషనర్ రజని, మాయన్నార్ దేశ కౌన్సిల్ సభ్యులు రంగనాథన్, అంతర్జాతీయ న్యాయ నిపుణుడు శ్రీనివాస రావు , చెన్నై క్రైమ్ ఏఎస్పీ తంగరాజన్ , భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జాతీయ కమిషనర్ సుకుమార్ , కలకత్తా కి చెందిన సుభాష్ సాహా, కర్ణాటకకు చెందిన డా. రామచంద్ర, తెలంగాణకు చెందిన వరుసగా ఆరుసార్లు ఎంఎల్ఏ తదితరులు పాల్గొన్నారు. దేశంలోని అనేక రంగాల్లో సేవలు చేసిన వందలాది మందికి డాక్టరేట్లు ప్రదానం చేసి సేవా యొక్క పరమార్థాన్ని తెలియజేశారు.

## జిల్లాస్థాయి పీజీఆర్ఎస్‌కు 145 అర్జీలు

- ప్రతి అర్జీపైనా ప్రత్యేక దృష్టిపెట్టండి
- అర్జీదారులు సంతృప్తి చెందేలా సమస్యను పరిష్కరించండి
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ, ఫిబ్రవరి 17 (జర్నలిస్ట్ ఫైల్)**



రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) జిల్లాస్థాయి కార్యక్రమానికి 145 అర్జీలు వచ్చాయని.. ప్రతి అర్జీపైనా ప్రత్యేకంగా దృష్టిపెట్టి అర్జీదారులు సంతృప్తి చెందేలా దరఖాస్తులను పరిష్కరించాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియతో కలిసి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి రెవెన్యూ, రెవెన్యూయేతర అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో 62 రెవెన్యూ అర్జీలు, 83 రెవెన్యూయేతర అర్జీలు వచ్చాయి. రెవెన్యూయేతర అర్జీల్లో పురపాలక శాఖకు 24, పోలీసు శాఖకు 18, డీఆర్‌డీఏకు 7, గృహనిర్మాణానికి ఆరు అర్జీలు వచ్చాయి. పంచాయతీరాజ్‌కు 4, వ్యవసాయ, ఆరోగ్య శాఖలకు మూడు చొప్పున అర్జీలు అందాయి. విద్య, మార్కెటింగ్, విభిన్న ప్రతిభావంతులు, రహదారులు-భవనాలు, ఆర్ఐవోకు రెండు చొప్పున అర్జీలు వచ్చాయి. విద్యుత్, ప్రజా రవాణా, ఎండోమెంట్, పశుసంవర్ధక, డ్వామా, అడవులు, గ్రామీణ నీటి సరఫరా, నైపుణ్యాభివృద్ధి విభాగాలకు ఒక్కో అర్జీ వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ నిర్దేశించిన గడువులోగా ప్రతి సమస్యను పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై సంబంధిత శాఖాధికారులు ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని సూచించారు. రెవెన్యూ మరియు రెవెన్యూయేతర దరఖాస్తులను నిష్పక్షపాతంగా, పారదర్శకంగా పరిష్కరించాలన్నారు. అర్జీల పరిష్కారంపై క్షేత్రస్థాయి అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటూ సత్వర పరిష్కారానికి కృషిచేయాలన్నారు.

### విశాఖలో కమ్యూనిటీ ఔట్రీచ్ కార్యక్రమాన్ని విజయవంతంగా

## ముగించిన ఫీనామ్ కేర్స్-బాయిరెడ్డి ఫౌండేషన్



**విశాఖపట్నం, ఫిబ్రవరి 17 (జర్నలిస్ట్ ఫైల్)**

ఫీనామ్, దాని కార్పొరేట్ సామాజిక బాధ్యత చొరవ ఫీనామ్ కేర్స్ ద్వారా, బైరెడ్డి ఫౌండేషన్‌తో కలిసి, విశాఖపట్నంలో అర్థవంతమైన కమ్యూనిటీ ఔట్రీచ్ డ్రైవ్‌ను విజయవంతంగా ముగించింది. ఈ చొరవలో భాగంగా, బృందం బ్లైండ్ స్కూల్, ఎండాడ మరియు ఆనంద మార్గ అనాథ శరణాలయాన్ని సందర్శించి, 70 మందికి పైగా పిల్లలకు మద్దతునిచ్చింది. ఈ డ్రైవ్ కంపెనీ సిఎస్ఆర్ నిధులతో పాటు ఉద్యోగుల విరాళాల ద్వారా కిరాణా సామాగ్రి మరియు అవసరమైన సామాగ్రిని సేకరించడంపై దృష్టి పెట్టింది, మొత్తం 100,000 ఈ చొరవ కోసం ఉపయోగించబడింది. రెండు సంస్థలలో గుర్తించబడిన నిర్దిష్ట అవసరాల ఆధారంగా, అర్థవంతమైన మరియు ఆచరణాత్మక మద్దతును నిర్ధారించడానికి కిరాణా సామాగ్రి, స్టేషనరీ, రోజువారీ వినియోగ నిత్యావ సరాలు మరియు వినోద వస్తువులను ఆలోచనాత్మకంగా పంపిణీ చేశారు. ఈ చొరవ కేవలం భౌతిక విరాళాలకే పరిమితం కాలేదు; ఉద్యోగులు పిల్లలతో నాణ్యమైన సమయాన్ని కూడా గడిపారు, సందర్శనను ఆకర్షణీయంగా మరియు చిరస్మ రణీ యంగా మార్చారు. ఈ కార్యకలాపంలో ఉదారంగా సహకరించిన మరియు చురుకుగా పాల్గొన్న అన్ని ఉద్యో గులకు ఫెనామ్ హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు. వారి భాగస్వామ్యం సంస్థ యొక్క కరుణ, బాధ్యత మరియు సమాజ నిశ్చితార్థం యొక్క బలమైన సంస్కృతిని ప్రతిబింబిస్తుంది. ఈ సందర్భంగా ఫెనోమ్‌లోని వీపీ-హెచ్ ఆర్ ఒ టీఏ శ్రీనివాస్ పిండి మాట్లాడుతూ, “ఈ డ్రైవ్ మన చుట్టూ ఉన్న సమా జాలలో సానుకూల మరియు స్థిరమైన ప్రభావాన్ని సృష్టించేందుకు మా నిరంతర నిబద్ధతను ప్రతిబిం బిస్తుంది. మా ఉద్యోగుల ఉత్సాహభరితమైన భాగస్వా మ్యం మా సమిష్టి బాధ్యత మరియు కరుణ యొక్క బలా న్ని ప్రదర్శిస్తుంది. ఫెనోమ్ కేర్స్ ద్వారా, మేము ప్రభా వవంతమైన సిఎస్ఆర్ చొరవలను చేపట్టడం కొనసా గిస్తాము మరియు సమాజానికి అర్థవంతంగా దోహ దపడతాము.” ఫెనోమ్ తన సిఎస్ఆర్ చొరవలను విస్తరించడానికి కట్టుబడి ఉంది మరియు భవిష్యత్తులో విద్య, సంక్షేమం మరియు సమాజ అభివృద్ధికి మద్దతు ఇచ్చే లక్ష్యంతో మరిన్ని కార్యక్రమాలను చేపట్టాలని యోచిస్తోంది.

## అద్భుతానికి అడుగు దూరంలో కృష్ణా యూనివర్సిటీ






**విజయవాడ, ఫిబ్రవరి 17 (జర్నలిస్ట్ ఫైల్)**

స్థానిక మారిస్ స్టెల్లా కళాశాల ప్రాంగణంలో కృష్ణా యూనివర్సిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ మహిళల నెట్ బాల్ టోర్నమెంట్లో కృష్ణా యూనివర్సిటీ జట్టు లీగ్ దశకు చేరి అద్భుతం చేయటానికి అడుగు దూరం నిలిచింది. లీగ్ దశకి చేరుకోడానికి కృష్ణా యూనివర్సిటీ జట్టు తమ చివరి నాక్కౌట్ మ్యాచ్ లో ఈరోజు కవి కులగురు కాళిదాస్ సాంస్కృట్ యూనివర్సిటీ తలపడనుంది. మూడవ రోజు అన్ని పోటీలు రసవత్తరంగా సాగాయి. అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన జట్లు తమ ప్రత్యర్థులను చిత్తు చేసి లీగ్ లో తమ స్థానం ఖరారు చేసుకోవాలని ఉవ్విలూరుతున్నాయి.కృష్ణా యూనివర్సిటీతో పాటు లీగ్ బెర్తు కోసం ఈ రోజు సావిత్రిబాయ్ పూలె యూనివర్సిటీ పంజాబ్ యూనివర్సిటీతో, హేంచంద్ యాదవ్ యూనివర్సిటీ ఢిల్లీ యూనివర్సిటీతో, కాలికట్ యూనివర్సిటీ సి. హెచ్. చరణ్ సింగ్ యూనివర్సిటీ తో పోటీపడి తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నాయి. ఈ పోటీలలో విజయం సాధించిన జట్లు రౌండ్ రోబిన్ లీగ్ పద్ధతిలో తలపడి మొదటి నాలుగు స్థానాలలో నిలుస్తాయి

## బాధిత కుటుంబానికి అండగా సర్పంచ్ స్వప్న భూపాల్ రెడ్డి



కేశంపేట, (జర్నలిస్ట్ ఫైల్) : కేశంపేట మండలంలోని పోమాల్ పల్లి గ్రామ పంచాయతీకి చెందిన పారిశుధ్య కార్మికుడు బ్యాగరి జంగయ్య అనారోగ్యంతో సోమవారం ఉదయం మృతి చెందడంతో గ్రామంలో విషాదం నెలకొంది. విషయం తెలుసుకున్న పోమాల్ పల్లి సర్పంచ్ బుర్రి స్వప్న భూపాల్ రెడ్డి బాధిత కుటుంబాన్ని స్వయంగా సందర్శించి పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెబుతూ, అంత్యక్రియల ఖర్చుల కోసం రూ.5000 నగదు అందజేశారు. అలాగే గ్రామానికి చెందిన రవిశర్మ రూ.3000 ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు కలిసి జంగయ్య కుటుంబానికి అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. పరామర్శించిన వారిలో వార్డు సభ్యులు నిదురం జంగయ్య యాదవ్, చాకలి అనిత కృష్ణ, హనుమగళ్ల రాములమ్మ బాలయ్య, దాసరి యాదమ్మ నర్సింలు, రామచంద్రయ్య, పెబ్బే చెంద్రయ్య, జంగయ్య యాదవ్, దాసరి హనుమంత్, బావండ్ల రాజు, చింతగూడెం శేఖర్, పెబ్బే సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు. పారిశుధ్య సేవల్లో ఎప్పుడూ ముందుండే జంగయ్య మృతి గ్రామ ప్రజలను కలచివేసిందని తెలిపారు. కుటుంబానికి ప్రభుత్వం, గ్రామపంచాయతీ నుంచి మరింత సహాయం అందించాలని గ్రామస్తులు కోరారు.

## బస్వంఅప్ప, అందే మోహన్ కు అభినందనలు తెలిపిన తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి



కేశంపేట, (జర్నలిస్ట్ ఫైల్) : కేశంపేట మండలానికి చెందిన మాజీ జడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, షాద్ నగర్ మున్సిపాలిటీ చైర్మన్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అగ్గనూరు బస్వంఅప్ప గారికి, వైస్ చైర్మన్‌గా ఎంపికైన అందే మోహన్ గారికి మరియు కొత్తగా ఎన్నికైన కౌన్సిలర్లందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ పారదర్శక పాలన అందించాలని, పట్టణ అభివృద్ధి, మౌలిక సదుపాయాల మెరుగుదల, శుభ్రత, నీటి సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలని సూచించారు. ప్రజల సహకారంతో షాద్ నగర్‌ను అభివృద్ధి మార్గంలో నడిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. నూతన పదవిదారుల నాయకత్వంలో పట్టణం మరింత పురోగతి సాధించాలని కోరుకుంటూ ఆమె శుభాకాంక్షలు తెలిపారు.

## హరహర మహాదేవ నినాదాలతో మార్మోగిన గ్రామం





కేశంపేట, (జర్నలిస్ట్ ఫైల్) : చింతకుంటపల్లి గ్రామంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామంలోని భక్తులు, పెద్దలు, యువత కలిసి భక్తి శ్రద్ధలతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సర్పంచ్ పోచమోని రమేష్ యాదవ్--ప్రవళిక దంపతులు, అనేమోని మల్లేష్ యాదవ్--లక్ష్మమ్మ దంపతులు కళ్యాణాన్ని నిర్వహించి దేవదంపతుల ఆశీస్సులు పొందారు. పంతులు వీరుపక్షాయ్య వేదమంత్రాల నడుమ సంప్రదాయబద్ధంగా శివపార్వతుల కళ్యాణాన్ని జరిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జిన్నారం సంధ్య, వార్డ్ సభ్యులు కళమ్మ, మనీషా, జంగయ్య, మల్లేష్, శివ తదితరులు పాల్గొన్నారు. మాజీ ఉపసర్పంచ్ పద్మతో పాటు మాజీ వార్డ్ సభ్యులు, గ్రామ యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని మరింత భక్తిశ్రద్ధలతో నింపారు. హరహర మహాదేవ నినాదాలతో గ్రామం మార్మోగగా, ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించి భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ వేడుక ద్వారా గ్రామస్తుల ఐక్యత, భక్తి భావం మరింత బలపడిందని పెద్దలు అభిప్రాయపడ్డారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి గ్రామ పెద్దలు కృతజ్ఞతలు తెలిపారు.

## అక్రమ డీజిల్ తరలింపు అడ్డుకున్న అధికారులు



దమ్మపేట ఫిబ్రవరి 17 (జర్నలిస్ట్ ఫైల్) : సోమవారం ఆంధ్ర ప్రాంతంలోని వేగవరంనుంచి దమ్మపేట వైపు సరైన ధ్రువపత్రాలు లేకుండా అక్రమంగా తరలిస్తున్న 600 లీటర్ల డీజిల్‌ను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మందలపల్లి క్రాస్ రోడ్ వద్ద తనిఖీలు నిర్వహించిన అధికారులు, ఒక ఎర్టిగా కారుతో పాటు ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. స్వాధీనం చేసుకున్న డీజిల్, వాహనం మరియు నిందితులను తదుపరి చర్యల నిమిత్తం సివిల్ సప్లై డిపార్ట్‌మెంట్కు అప్పగించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, తెలంగాణ ప్రభుత్వం అనుమతి లేకుండా ఇంధనాన్ని అక్రమంగా నిల్వ చేయడం లేదా తరలించడం చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. ఇలాంటి అక్రమ వ్యాపారాలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## దహన సంస్కారానికి ఆర్థిక సహాయం అందించిన అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి



ముదినేపల్లి, ఫిబ్రవరి 17 (జర్నలిస్ట్ ఫైల్) : దహన సంస్కారానికి ఆర్థిక సహాయాన్ని ప్రముఖ వైద్యుడు అంబుల మనోజ్ కుమార్తె,అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్టవిఅందచేశారు. ముదినేపల్లి మండలం వణుదూరు శివారు కొత్తపల్లి గ్రామంలో నివసిస్తున్న మాస్టారు నందిగామ వెంకట రమణ భార్య వెంకట రమణ మరణించినారని అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి,ఆమె తండ్రి మనోజ్ లకు తెలిసి రమణ మాస్టారు నిరుపేదగా జీవిస్తూ వృద్ధాప్యం చేత ప్రభుత్వం వారిచ్చే వృద్ధాప్య ఫింక్షన్ తో జీవిస్తున్నారని అన్నారు. అనారోగ్యం సమస్యతో గత కొంతకాలంగా రమణ మాస్టారు భార్య మంచంలోనే వున్నారని,ఆమె మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించి, 5000వేల రూపాయలు ఆర్థిక సహాయము అందించారు. వెంకటరమణ మాస్టారుకి, వారి కుమార్తె,అల్లునకు అమరావతి బ్రాండ్ అంబాసిడర్ అంబుల వైష్ణవి తరపున, మనోజ్ తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## భీంగల్ మున్సిపల్ చైర్ పర్సన్ గా బోదిరె నాగమణిస్వామి ప్రమాణ స్వీకరం..



నిజామాబాద్ జిల్లా భీంగల్ మున్సిపాలిటీ ఫిబ్రవరి 17 (జర్నలిస్ట్ ఫైల్) : భీంగల్ పట్టణంలో నూతన చైర్మన్‌గా బోదిరే నాగమణి, వైస్ చైర్మన్‌గా సంటిలతనర్సయ్య సోమవారం పదవీ ప్రమాణ స్వీకారం చేశరు. మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలోజరిగిన కార్యక్రమంలో అధికారులు, ప్రజ ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చైర్మన్ బోదిరే నాగమణి మాట్లాడుతు పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని, ప్రజల సమస్యలను ప్రాధన్యతతో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. వైస్ చైర్మన్ సంటిలతనర్సయ్య కూడ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం సమష్టిగా పనిచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పలువురు ప్రజ ప్రతినిధులు శుభాకాంక్షలు తెలియజేశరు.

# 12వ పి. ఆర్. సి. గడువు పూర్తయినా కమిషన్ వేయకపోవడం దురదృష్టకరం

### ఐక్యవేదిక చైర్మన్ కె. ఆర్. సూర్యనారాయణ
### విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలో
### త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేయాలి



విజయవాడ, ఫిబ్రవరి 17 (జర్నలిస్ట్ ఫైల్) : 12వ పి.ఆర్.సి గడువు పూర్తి అయ్యి 30 నెలలు దాటినా ఇప్పటి వరకు కమిషన్ వేయకపోవడం పట్ల ఐక్యవేదిక చైర్మన్ కేఆర్ సూర్యనారాయణ అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యాధరపురంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన ఐక్య వేదిక సభ్య సంఘాల సమావేశంలో అయన పాల్గొని



మాట్లాడారు. ప్రభుత్వం వెంటనే విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలో త్రిసభ్య కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ బకాయిలపై నిర్ణయాన్ని రాష్ట్ర అసెంబ్లీలో ప్రకటించాలని, ప్రభుత్వ బకాయిలకు ప్రత్యామ్నాయంగా భూమిని కేటాయించాలని దీని వలన అటు ప్రభుత్వానికి ఇటు ఉద్యోగులకు మంచి జరుగుతుందని సూచించారు. ఉద్యోగులకు ఇళ్ల స్థలాలు కేటాయించడం ద్వారా గృహ నిర్మాణ కార్మికులకు పూర్తిస్థాయిలో పని దొరుకుతుందని తద్వారా అటు కార్మికులకు ఇటు ఉద్యోగస్తులకు ఆర్థిక ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. రివైజ్డ్ పెన్షన్ డ్రాఫ్ట్ రూల్స్ 2026 ప్రధానంగా దీనిలో ఉన్నటువంటి సమస్యలను గురించి వివరంగా చర్చించారు. ఈ రూల్స్ గురించి ఉద్యోగుల ఆందోళన అర్థం చేసుకుని ప్రభుత్వం ఉద్యోగులకు ఉపాధ్యాయులకు ప్రయోజనకరంగా ఉండేలా తాము ప్రాతినిధ్యం వహిస్తామని హామీ ఇచ్చారు. ఓ పి ఎస్ అమలుపరిచేలా ప్రభుత్వాన్ని కోరుతామని, డిఏల చెల్లింపులో పెన్షనర్లకు ఎడిషనల్ క్వాంటం ఆఫ్ పెన్షన్ అమలు, కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణ ఉపాధ్యాయులకు పనిభారం కలిగించే చర్యలను తొలగించేలా సమస్యలకు సరైన పరిష్కారం కోసం కృషి చేస్తామని తెలిపారు. పని ఒత్తిడికి ఉద్యోగులు, ఉపాధ్యాయులు గురికాకుండా పని భారాన్ని తగ్గించాలని కోరారు. తగు మార్గదర్శకాలు ప్రభుత్వం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు పని భారంతో చనిపోవడంపై సభ్య సంఘాలు ఆందోళన వ్యక్తం చేశాయి. ఐక్యవేదిక సమావేశం మార్చి రెండవ వారంలో ఏర్పాటు చేస్తామని ఉద్యోగుల సమస్యలపై పూర్తిస్థాయిలో చర్చించి కార్యాచరణను ప్రకటిస్తామని సమావేశంలో తీర్మానించారు. ఈ సందర్భంగా మార్చి 7న రాష్ట్రవ్యాప్తంగా మహిళా ఉద్యోగులతో నిర్వహించబోయే అంతర్జాతీయ మహిళా దినోత్సవ కరపత్రాలను ప్రతి జిల్లా నుండి వచ్చిన ప్రతినిధులకు అందజేసి విస్తృతంగా ప్రచారం చేపట్టాలని అత్యధిక సంఖ్యలో మహిళలు, మహిళా ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని రాష్ట్ర మహిళ విభాగ అధ్యక్షురాలు డాక్టర్ పామర్తి లీలావతి కోరారు. సమర్థుడైన నాయకుని ఆధ్వర్యంలో ఈ ఐక్యవేదిక తలపెట్టిన కార్యక్రమాలకు సైనికులవలె క్రమశిక్షణతో పనిచెయ్యాలని కోరారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకు అలసత్వం వహించకుండా సరైన మార్గదర్శకత్వం, రూల్స్ దానికి సంబంధించిన సరైన సమాచారంతో విద్యావంతులైన ఉద్యోగులు ప్రజాస్వామ్య పద్ధతిలో కృషి చేద్దామని తెలిపారు. ఉద్యోగుల సమక్షంలో సీ. పీ. ఎస్. కు వ్యతిరేకంగా మార్చి 1 న విశాఖపట్నం లో చేపట్టబోయే 'సీ. పీ. ఎస్. తుఫాన్ ' పోస్టర్లను అధ్యక్షులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ జనరల్ బాజీ పటాన్, మాగంటి శ్రీనివాసరావు, ఏపీజీఏ ప్రధాన కార్యదర్శి ఎం రమేష్ కుమార్, ఉపాధ్యక్షులు కేదారేశ్వర రావు, వెంకటేశ్వర రెడ్డి, కరిమి రాజేశ్వరరావు, పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పి రామచంద్రారెడ్డి కె.వి.రమణ మహిళా నర్సింగ్ అసోసియేషన్ అధ్యక్షురాలు డి. మంజుల దేవి, రేణుక, సుధా శ్రీనివాస్, సంపూర్ణ సభ్య సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



# వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గా గడ్డం అనన్య

### రాజకీయ చాణక్యం సఫలం
### అనుకున్నది అనుకున్నట్టు జరిగింది
### కుమార్తెకు చైర్ పర్సన్ పదవి బహుమానం
### మున్సిపల్ ఎన్నికల్లో మెజారిటీ సీట్లు కైవసం
### తన బలాన్ని నిరూపించుకున్న గడ్డం ప్రసాద్ కుమార్



(జర్నలిస్ట్ ఫైల్) వికారాబాద్ ఫిబ్రవరి 17 : వికారాబాద్ మున్సిపాలిటీలో 17వ వార్డు కౌన్సిలర్‌గా ఎన్నికైన గడ్డం అనన్య ఏకగ్రీవంగా మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఎన్నుకొన్నారు. వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యుడు, తెలంగాణ రాష్ట్ర శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కుమార్తెగా రాజకీయ వాతావరణం లో పెరిగిన గడ్డం అనన్య, ప్రజల విశ్వాసంతో ఈ కీలక బాధ్యతలను స్వీకరించడం



స్థానిక రాజకీయాల్లో ఒక ముఖ్యమైన ఘట్టంగా భావిస్తున్నారు. మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఇంచార్జి ఎన్నికల అధికారి, జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్ ముందుగా నూతనంగా ఎన్నికైన 34 మంది వార్డు కౌన్సిలర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ పదవికి గడ్డం అనన్య ఒక్కరే నామినేషన్ దాఖలు చేయడంతో ఆమెను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు అధికారికంగా ప్రకటించారు. తరువాత ఎన్నికల అధికారి సుదీర్ ఆమెతో చైర్‌పర్సన్‌గా ప్రమాణ స్వీకారం చేయించగా సభలో హర్షధ్వానాలు మార్మోగాయి. పదవీ బాధ్యతలు స్వీకరించే ముందు తన మాతృమూర్తి స్వర్గీయ గడ్డం శైలజ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించించారు తదుపరి వైస్ చైర్మన్‌గా 10వ వార్డు కౌన్సిలర్ అర్ధ సుధాకర్ రెడ్డి ఎన్నిక కావడంతో మున్సిపల్ పాలనకు కొత్త బృందం సిద్ధమైంది. ఎక్స్ అఫీషియో సభ్యుడిగా సమావేశానికి హాజరైన గడ్డం ప్రసాద్ కుమార్ నూతన చైర్మన్ గడ్డం అనన్యకు, వైస్ చైర్మన్ అర్ధ సుధాకర్ రెడ్డికి మరియు అన్ని వార్డు సభ్యులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, సన్నిహితులు, అభిమానులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొని అభినందనలు తెలిపారు. ప్రజల ఆశీస్సులతో, సమష్టి సహకారంతో వికారాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ కార్యక్రమం ముగిసింది.

## అండర్--19 వరల్డ్‌కప్ విజేతకు భవన్స్ ఘన సన్మానం

### భారత్‌కు కీర్తి తెచ్చిన ఆరోన్ జార్జ్ వర్గీస్‌కు విద్యార్థుల అభినందనలు...



నేరేడ్ మెట్, ఫిబ్రవరి 17 (జర్నలిస్ట్ ఫైల్) : భారత్ అండర్--19 జట్టు వరల్డ్‌కప్ విజయానికి కీలక పాత్ర పోషించిన యువ క్రికెటర్ ఆరోన్ జార్జ్ వర్గీస్‌ను సైనిక్‌పురిలోని భవన్స్ వివేకానంద కళాశాల ఘనంగా సన్మానించింది. బి.కాం మొదటి సంవత్సరం విద్యార్థిగా చదువుతున్న ఆరోన్ సోమవారం కళాశాలకు విచ్చేసి అధ్యాపకులు, విద్యార్థుల అభినందనలు అందుకున్నాడు. సెమీఫైనల్లో ఆఫ్ఘనిస్తాన్‌పై మోచేతి గాయం ఉన్నప్పటికీ అజేయంగా 115 పరుగులు సాధించి జట్టును రికార్డు స్థాయి 311 పరుగుల ఛేజ్ వైపు నడిపిన ఆరోన్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కించుకున్నాడు. ఫైనల్లో ఇంగ్లాండ్‌పై భారత్ 100 పరుగుల తేడాతో విజయం సాధించి కప్‌ను కైవసం చేసుకుంది. ప్రిన్సిపాల్ డా. జి.ఎస్.వి.ఆర్.కె. చౌదరి మాట్లాడుతూ, అండర్--19 వరల్డ్‌కప్ గెలిచిన ఆరోన్‌పై గర్వంగా ఉందన్నారు. మరింత కృషి చేసి సీనియర్ జాతీయ జట్టులో స్థానం సంపాదించాలని ఆకాంక్షించారు. ఉపప్రిన్సిపాల్ ప్రసన్న, విభాగాధిపతులు కలిసి ఆరోన్‌ను సన్మానించారు. కార్యక్రమంలో విద్యార్థులు అతని ఆసియా కప్ ప్రదర్శనలు, దేశీయ స్థాయి విజయాలను ప్రస్తావించి అభినందించారు. యువ క్రీడాకారుడి విజయంతో కళాశాలలో ఉత్సాహ వాతావరణం నెలకొంది.



## ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను కలిసిన వంగపల్లి అంజయ్య స్వామి

### మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు



గజ్వేల్ నియోజకవర్గం ఫిబ్రవరి 17 (జర్నలిస్ట్ ఫైల్) : యాదగిరిగుట్ట భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం కాచారం శ్రీ గౌరీ రేణుకా వాసవి బసవ లింగేశ్వర స్వామి దేవస్థానం వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి ఆదివారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాశివరాత్రి పురస్కరించుకొని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను మర్యాదపూర్వంకంగా కలిసి వారికి శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందని అలాగే ఇటీవల కాచారం శ్రీ గౌరీ రేణుక వాసవి బసవలింగేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించిన ఆలయ వార్షికోత్సవ వేడుకలు, శివపార్వతుల కళ్యాణం, రేణుక మాత కళ్యాణం ప్రసాదం అందజేయడం జరిగిందని అన్నారు,

## కొండపాక రుద్రేశ్వర ఆలయంలో శివరాత్రి వేడుకలు



గజ్వేల్ నియోజకవర్గం ఫిబ్రవరి 17 (జర్నలిస్ట్ ఫైల్) : సిద్దిపేట జిల్లా : కొండపాక మండల కేంద్రంలోని పురాతన దేవాలయం శ్రీ రుద్రేశ్వరాలయంలో మహాశివరాత్రి వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం ఆలయంలో రుద్రేశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, సర్పంచ్ నవీన శ్రీనివాస్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. రుద్రేశ్వర స్వామి దేవాలయం కాకతీయుల కాలంనాటిదని, రుద్రేశ్వరస్వామీ ఎంతో మహిమాన్వితుడని తెలిపారు. శిథిలావస్థలో ఉన్నా దేవాలయాన్ని గ్రామస్తుల సహకారంతో, దాతల సహకారంతో పునర్నిర్మాణం చెప్పట్టామని, రుద్రేశ్వరస్వామి వారిని దర్శించుకుంటే కోరిన కోర్కెలు నెరవేరుతాయని భక్తుల విశ్వాసమని, శివరాత్రి సందర్భంగా మూడు రోజులు విశేష పూజలు, వేడుకలు, నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు మహా అన్నప్రసాదం అందజేయడం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నటరాజ శర్మ, ఉమేష్ మిశ్రా, ఆలయ కమిటీ చైర్మన్ అనంతుల శ్యామ్ మోహన్, కనక రాములు, బాలయ్య, ఆలయ కమిటీ సభ్యులు, రుద్రేశ్వర ట్రస్ట్ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ విశ్వనాథ ఆలయంలో కూచిపూడి నృత్య కళా వైభవం

### శిష్య బృందంతో మెప్పించిన గురువు కల్పన



మంచిర్యాల ఫిబ్రవరి 17 (జర్నలిస్ట్ ఫైల్) : మంచిర్యాల పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో గల శ్రీ విశ్వనాథ ఆలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ నందిని నృత్యాలయం ఆధ్వర్యంలో కూచిపూడి నృత్య ప్రదర్శన ఘనంగా జరిగింది. ఫౌండర్ మరియు గురువు, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఎక్సలెన్స్ అవార్డు గ్రహీత, అన్నం కల్పన తన శిష్య బృందంతో శివతాండవం, భక్తి భావాలను ప్రతిబింబించే నృత్య రూపకాలను అద్భుతంగా ప్రదర్శించి ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ ఈవో, అర్చకులు సమన్వయంతో నిర్వహించగా, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తిలకించారు. నృత్య ప్రదర్శన అనంతరం కళాకారుల ప్రతిభను గుర్తించి వారికి అవార్డులు ప్రదానం చేయగా, గురువు కల్పనను ఘనంగా సన్మానించి సత్కరించారు. ప్రతి మహాశివరాత్రికి శ్రీ నందిని నృత్యాలయం శివభక్తితో కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోందని నిర్వాహకులు తెలిపారు. ఈ కూచిపూడి నృత్య వైభవం మహాశివరాత్రి వేడుకలకు ప్రత్యేక శోభను చేకూర్చిందని భక్తులు, కళాభిమానులు ప్రశంసలు కురిపించారు.



# బీపీకి ఏడాదికి రెండు ఇంజెక్షన్లు చాలు

## శాస్త్రవేత్తల పరిశోధనల్లో సత్ఫలితాలు : లాన్సెట్

న్యూఢిల్లీ, (జర్నలిస్ట్ ఫైల్) : రక్తపోటు (బీపీ) నియంత్రణకు ఇక రోజూ మాత్రలు వేసుకోవాల్సిన అవసరం ఉండక పోవచ్చు. ఏడాదికి రెండు ఇంజెక్షన్లు చేయించు కుంటే చాలు, ఇవి సమీప భవిష్యత్తులో అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. ఈ దిశగా శాస్త్రవేత్తల పరిశోధనలు సత్ఫలితాలు ఇస్తున్నాయని ప్రముఖ మెడికల్ జర్నల్ 'లాన్సెట్' ఓ వ్యాసం ప్రచురించింది. దాని ప్రకారం అమెరికాకు చెందిన రోష్ అండ్ అల్నైలమ్ ఫార్మాస్యూటికల్స్ ఆర్ఎన్ఏ టెక్నాలజీతో జిలెబెసిరన్ అనే ఇంజెక్షన్‌ను అభివృద్ధి చేసింది. ప్రస్తుతం మూడో దశ ట్రయల్స్‌లో ఉంది. ఇది బీపీకి ప్రధాన కారణమైన, కాలేయం నుంచి ఉత్పత్తి అయ్యే యాంజియోటెన్సినోజెన్ అనే ప్రొటీన్‌కు అడ్డుకట్ట వేస్తుంది. ఒక ఇంజెక్షన్ చేస్తే 6 నెలల పాటు సమర్థంగా పనిచేసినట్టు పరిశోధనల్లో గుర్తించారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లా లో నూతనముగా ఎన్నికైన పాలకవర్గాలకు అభినందనలు తెలిపిన మంత్రి తుమ్మల



ఖమ్మం, (జర్నలిస్ట్ ఫైల్) : ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా మున్సిపాలిటీలో ఎన్నికైన కొత్త చైర్మన్ లకు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తన అభినందనలు తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా పనిచేయాలని, పారదర్శకతతో ప్రజా సమస్యలను పరిష్కరించాలని, పట్టణాలలో మౌలిక వసతుల విస్తరణ, పారిశుద్ధ్యం తాగునీటి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. ప్రజలకు అందుబాటులో ఉండి కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేయాలని మంత్రి తుమ్మల తెలిపారు. కోటి ఆశలతో మిమ్మల్ని గెలిపించిన ప్రజల మనోభావాలను గౌరవించాలని కొత్తగా ఎన్నికైన మున్సిపాలిటీల చైర్ పర్సన్ లకు, కొలువుదీరిన పాలకవర్గానికి మంత్రి తుమ్మల తన శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు.

# హెల్త్ ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిష్టియానా చౌంగ్తు కి కృతజ్ఞతలు తెలిపిన తెలంగాణ ఎల్టి అసోసియేషన్



హైదరాబాద్, ఖమ్మం,ఫిబ్రవరి 17(జర్నలిస్ట్ ఫైల్): తెలంగాణ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా ల్యాబ్ టెక్నీషియన్ పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ నాయకులు పేర్కొన్నారు. సోమవారం హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిసినయూనియన్ నాయకులు క్రిష్టినా కి కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో ల్యాబ్ టెక్నీషియన్లు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను ఆమె దృష్టికి తీసువాచ్చమని వీటిలో ప్రధానంగా గ్రేడ్ -2 నుండి గ్రేడ్ -1 పదోన్నతి విషయంలో జరుగుతున్నా విషయాన్ని ఆమె దృష్టికి తేగా వెంటనే సానుకూలంగా స్పందించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారని వారు వివరించారు. దానితో పాటు అనేక అపరిష్కృత సమస్యలను ఆమె దృష్టికి తీసుకు వెళ్ళమని ఉన్నాయని వాటి పట్ల ఆమె సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు ముఖ్యంగా జనవరి నెల చివరిలో పదవి విరమణ చేసిన ల్యాబ్ టెక్నీషియన్ రత్తయ్య గ్రేడ్ -1 నుండి గ్రేడ్ -2 ప్రమోషన్ పొందే విషయంలో ఆమె ప్రత్యేక శ్రద్ధ కనబరిచి పదోన్నతి పొందినందుకు సహకరించారని ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బిట్టా ప్రవీణ్ కుమార్, విజయభాస్కర్, ఎన్ సి రాజేందర్, రత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# స్వతంత్ర శాస్త్రవేత్త డాక్టర్ ఆర్ ఎస్ ఎస్‌కు శ్రీకృష్ణదేవరాయ సేవా రత్న జాతీయ పురస్కారం





కడప,ఫిబ్రవరి 17(జర్నలిస్ట్ ఫైల్): పరిధిలోని బ్రహ్మంగారి మఠం తోటపల్లి గ్రామంలోని శ్రీ అచలానంద ఆశ్రమంలో ఘనంగా రాయల జాతీయ మహాకవి సమ్మేళనం, శ్రీకృష్ణదేవరాయ సేవారత్న జాతీయ పురస్కార ప్రధాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని చైర్మన్ అల్లం రంగనాయకులు, అధ్యక్షులు బొల్లు రామ్మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. సభకు మాజీ రాజ్యసభ సభ్యులు ఎన్ తులసి రెడ్డి, సంస్కృతి స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి ఒంటెరు శ్రీనివాసులు రెడ్డి, అలాగే విరజానంద స్వామి తదితర విశిష్ట అతిథులు హాజరయ్యారు. కవుల సమక్షంలో స్వతంత్ర శాస్త్రవేత్త డాక్టర్ ఆర్ ఎస్ ఎస్‌కు శ్రీకృష్ణదేవరాయ సేవారత్న జాతీయ పురస్కారం అందజేయబడింది. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్ ఎస్ ఎస్ మాట్లాడుతూ భవిష్యత్తులో దేశీయ గోవుల స్వచ్ఛమైన గోమూత్రానికి పాలకంటే అధిక ధర లభించే అవకాశముందని తెలిపారు. ప్రస్తుతం తన పరిశోధనలో భాగంగా దేశీయ గోమూత్రంతో తయారు చేస్తున్న ఔషధాలు వ్యవసాయ రంగంలో మంచి ఫలితాలు ఇస్తున్నాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో గోమూత్రం ఆధారంగా మరిన్ని వ్యవసాయ మరియు పర్యావరణ అనుకూల ఔషధాలు అందుబాటులోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా, డాక్టర్ ఆర్ ఎస్ ఎస్ రచించిన "చీని, బత్తాయి, నిమ్మ" పుస్తకాన్ని వేదికపై ఉన్న ప్రముఖుల చేతుల మీదుగా ఆవిష్కరించారు.

# సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు నిర్వహించిన

### - భూక్య శంకర్ నాయక్

### సేవాలాల్ పై అపరిమిత భక్తి- పెద్దపల్లి డిసిపి రామ్ రెడ్డి



మంథని/పెద్దపల్లి, ఫిబ్రవరి 17 (జర్నలిస్ట్ ఫైల్) : పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం బ్రాహ్మణపల్లి లంబడి తండ లో సద్గురు శ్రీ సంపత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు భూక్య శంకర్ ఇస్లావత్ రాజు, నగవ తిరుపతి జరపడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి పోలీస్ అధికారి డిసిపి రామ్ రెడ్డి హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా పెద్దపల్లి డిసిపి రామ్ రెడ్డి మాట్లాడుతూ హిందు ధర్మానికి, బంజారా సమాజ అభివృద్ధి కోసం జన్మించిన మహానుభావుడు, బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ అని ఆయన చిత్రపటానికి పూలమాలలు పెట్టి నివాళులు అర్పించారు. సేవాలాల్ మహారాజ్ అడుగుజాడల్లో నడుస్తూ భక్తిని ప్రదర్శించారు. అలాగే సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ గిరిజనుల ఆరాధ్య దైవమే కాక, వారి సంక్షేమం, అభ్యున్నతి కోసం అలుపెరగని పోరాటం చేసిన మహనీయుడు. బంజారా సమాజానికి ఆయన చేసిన సేవ దేవునితో సమానం. ఆయన జీవితాన్ని సమాజానికి అంకితం చేసిన మహనీయుడు అని తెలిపారు. అనంతరం అంతర్గాం తహసిల్దార్ తూము రవీందర్ పటేల్ మాట్లాడుతూ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయాలను మనందరం ఆదర్శంగా తీసుకోవడం, ఆయన బోధనలను మన జీవితంలో అనుసరించడం ప్రతి ఒక్కరి బాధ్యత. ఆయన చూపిన మార్గాన్ని మనం పాటిస్తే సమాజం అభివృద్ధి చెందుతుంది అని తెలిపారు. అనంతరం మహిళలు వారి సాంప్రదాయాలకు అనుగుణంగా పాటలు పాడుతూ నృత్య ప్రదర్శన చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి డిసిపి బి రామ్ రెడ్డి, అంతర్గం తహసిల్దార్ తూము రవీందర్ పటేల్,భూక్య శంకర్ నాయక్, ఇస్లావత్ రాజు, నాగవత్ తిరుపతి, నాగవత్ శ్రీనివాస్, లౌడియా గణేష్,బానోతు సురేష్, లౌడియా హనుమంత్, సమూనాయక్, బాధవత్ రాజు నాయక్,, అంతర్గాం తహసీల్దార్ తూము రవీందర్ పటేల్, ఎంపీడీవో గాంభీరావుపేట తిరుపతి, ఎంపీ ఓ బైరి వేణుమాధవ్, అంతర్గాం సర్పంచ్ ఆంబోతు రవి నాయక్, బామ్లా నాయక్ తండ సర్పంచ్ బాదావత్ అంజి నాయక్,భూక్యా శంకర్ నాయక్, ఇస్లావత్ రాజు నాయక్, అంతర్గం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బోయ వెంకటస్వామి, బ్రాహ్మణపల్లి లంబాడీ తండా బంజారా యూత్, మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# కమ్మ పేద విద్యార్థుల్ని ఆదుకుంటాం

### శేర్లింగంపల్లి శాసనసభ్యులు పీఏసీ చైర్మన్ కమ్మ సేవా సంఘం సమాఖ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆరెక పూడి గాంధీ.




ఏన్కూరు, (జర్నలిస్ట్ ఫైల్) : కమ్మ కుటుంబంలోని పేద విద్యార్థులకు చేయూత నందిస్తూ సమాజ అభివృద్ధి కోసం పాటుపడాలని శేర్లింగంపల్లి శాసనసభ్యులు, కమ్మ సంఘం సేవా సమాఖ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఆరెక పూడి గాంధీ అన్నారు. ఏన్కూర్ మండల కేంద్రంలోని కమ్మవారి కళ్యాణ మండపం ఏసి ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పెద్ద సిటీ



తో సమానంగా ఏన్కూర్ కమ్మ కళ్యాణ మండపాన్ని నిర్మించి ఎంతో అందంగా తీర్చిదిద్దారని కొనియాడారు. ఇదే పట్టుదలతో కమ్మ సామాజిక వర్గం ఐక్యమై అన్ని రంగాల్లో ముందుకు ఉండాలని కోరారు. కమ్మ సమాజం అందరూ చేకూరి కాశయ్య ను స్మరించుకుంటూ వారిని ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.కమ్మ ప్రజల కోసం అనేక పోరాటాలు చేసి జీవితాన్ని త్యాగం చేశారని, అన్ని పార్టీల్లో కమ్మ సామాజిక వర్గం రాజకీయంగా ముందు ఉన్నారని తెలిపారు. కొందరు స్వార్థపరులు విభేదాలు సృష్టించి స్వలాభం కోసం ప్రాకులాడే వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని కోరారు. కమ్మ పేద విద్యార్థుల ఆదుకోవడం కోసం ఎప్పుడూ ముందు ఉంటామని తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడుతూ.... కమ్మ



వారి సంక్షేమం అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన మహనీయులు చేకూరి కాశయ్య ను స్మరించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. కమ్మ సామాజిక వర్గం రాజకీయపరంగా ఏ పార్టీలో ఉన్నప్పటికీ అందరూ కలిసిమెలిసి ఉండాలని కోరారు. ముందుగా శేర్లింగంపల్లి శాసనసభ్యులు గాంధీ, తాత మధుకు కమ్మ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. తాతా మధు, ఆరె క పూడి గాంధీ ప్రత్యేక పూజలు నిర్వహించి వేదమంత్రాల నడుమ కమ్మవారి కళ్యాణ మండపం ఏసీ ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తాళ్లూరి అప్పారావు, కమ్మ సంఘం సేవా సమాఖ్య తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడుసుమిల్లి వెంకటేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి పాతూరి వెంకటేశ్వరరావు, పాండురంగారావు పిన పాక ప్రభాకర్, తాళ్లూరి జీవన్ కుమార్, మేడ ధర్మారావు, ఉప్పలపాటి శ్రీకాంత్, మణుగూరు ఖమ్మం సంఘం సెక్రటరీ తోటకూర సతీష్, షాద్నగర్ కమ్మ సేవా సమితి కోశాధికారి వట్టి కొండ ఏ రయ్య, జుజూరి శ్రీనివాసరావు, గుత్తా వెంకటేశ్వరరావు, మాదినేని అశోక్, పొన్నం హరికృష్ణ , ఎంద్రాతి మోహన్ రావు, వడ్లమూడి రమణ, జూలూరుపాడు కమ్మ సంఘం నాయకులు ఎల్లంకి సత్యనారాయణ, కమ్మ సంఘం పెద్దలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మధిర మున్సిపల్ పీఠం హస్తం కైవసం

### చైర్‌పర్సన్‌గా సామినేని సుజాత, వైస్ చైర్మన్‌గా కోన ధని కుమార్ ఎన్నిక హాజరైన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఎక్స్ అఫీషియో ఓటు వినియోగం

ఖమ్మం, మధిర, (జర్నలిస్ట్ ఫైల్) : మధిర మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ తన ఆధిపత్యాన్ని చాటుకుంది. పట్టణ ప్రథమ పౌరురాలిగా సామినేని సుజాత, వైస్ చైర్మన్‌గా కోన ధని కుమార్ ఎన్నికయ్యారు. సోమవారం మధిర ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ఎన్నికల ప్రక్రియలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పాల్గొని తన ఎక్స్ అఫీషియో ఓటును వినియోగించుకున్నారు.

### ముందుగా అభినందనల వెల్లువ

అంతకుముందు, మధిరలోని తన క్యాంపు కార్యాలయంలో నూతనంగా గెలిచిన కాంగ్రెస్ కౌన్సిలర్లను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సాదరంగా ఆహ్వానించారు. భారీ మెజారిటీతో విజయం సాధించినందుకు వారిని అభినందించిన ఆయన, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ పట్టణ అభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని సూచించారు. అనంతరం క్యాంపు కార్యాలయం నుంచి కౌన్సిలర్లతో కలిసి ఎంపీడీవో కార్యాలయానికి చేరుకున్నారు.

### ప్రమాణ స్వీకారం ఎక్స్ అఫీషియో ఓటు

ఎంపీడీవో కార్యాలయంలో ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో



నూతన కౌన్సిలర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక కోసం జరిగిన ప్రక్రియలో భట్టి విక్రమార్క తన ఎక్స్ అఫీషియో ఓటును వేశారు. మెజారిటీ సభ్యుల మద్దతుతో చైర్‌పర్సన్ పదవికి సామినేని సుజాత, వైస్ చైర్మన్ పదవికి కోన ధని కుమార్ ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి నవీన్ బాబు అధికారికంగా ప్రకటించారు.

### అభివృద్ధికి బాటలు వేస్తాం : భట్టి

ఎన్నిక అనంతరం భట్టి విక్రమార్క మాట్లాడుతూ మధిర



మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరేలా చూస్తామని, ప్రజలు కాంగ్రెస్ పార్టీపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పని చేయాలని కౌన్సిలర్లకు సూచించారు. నూతనంగా ఎన్నికైన పాలకవర్గానికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు.

# అభివృద్ధి,సంక్షేమం, ప్రజల అచంచల విశ్వాసం

### మున్సిపల్ తీర్పుతో విపక్షాల నోళ్లు మూత మున్సిపల్ పోరులో కాంగ్రెస్ 'క్లీన్ స్వీప్' ఇది ప్రజా తీర్పునకు నిదర్శనం మధిర మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి



ఖమ్మం, మధిర,ఫిబ్రవరి 17(జర్నలిస్ట్ ఫైల్): "రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న పారదర్శక పాలన, చేపడుతున్న అభివృద్ధి పనులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలు ఉంచిన నమ్మకమే ఈ మున్సిపల్ ఎన్నికల విజయం" అని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. సోమవారం మధిరలో ఏర్పాటు



చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "కాంగ్రెస్ కేవలం గ్రామీణ పార్టీయేనని బురద చల్లిన వారికి ఈ ఎన్నికల ఫలితాలు చెంపపెట్టు" అని భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 90 నుంచి 95 మున్సిపాలిటీలను కాంగ్రెస్ కైవసం చేసుకోవడం చారిత్రాత్మక విజయమని కొనియాడారు. అసెంబ్లీ, పార్లమెంటు, పంచాయతీ ఎన్నికల తరహాలోనే మున్సిపల్ ఎన్నికల్లోనూ ఓటర్లు భారీ మెజారిటీని కట్టబెట్టారని, విజయం అందించిన ప్రతి ఓటరుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం ప్రజలు ప్రభుత్వంపై ఉంచిన నమ్మకానికి నిదర్శనమన్నారు. గడిచిన రెండు సంవత్సరాలుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర మంత్రిమండలి సమిష్టిగా పనిచేస్తూ అటు అభివృద్ధిని, ఇటు సంక్షేమాన్ని సమతూకంతో ముందుకు తీసుకెళ్ళి, అర్బన్ సెంటర్లను అభివృద్ధి బాట పట్టించారని భట్టి పేర్కొన్నారు.

### 2047 విజన్ 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ

తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా ఎదిగేలా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించిందని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. "మా పోటీ దేశంలోని ఇతర రాష్ట్రాలతో కాదు, ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలతోనే. 2047 విజన్ డాక్యుమెంట్ ద్వారా తెలంగాణను గ్లోబల్ హబ్‌గా మారుస్తాం" అని ధీమా వ్యక్తం చేశారు.

### ఉద్యోగాల కల్పనే లక్ష్యం

పట్టణీకరణకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనతో పాటు, పారిశ్రామికీకరణ ద్వారా భారీగా ఉద్యోగ అవకాశాలు సృష్టించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన వివరించారు. విస్తరిస్తున్న పట్టణాలను అభివృద్ధి చేయడానికిమున్సిపల్ శాఖ బాధ్యతలను స్వయంగా పర్యవేక్షిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పట్టణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి కోసం "ప్యూర్ - క్యూర్ - రేర్" విధానంతో ముందుకు సాగుతున్నారు. మున్సిపల్ పరిపాలనలో జవాబుదారీతనం పెంచడానికి మరియు పౌరులకు మెరుగైన జీవన ప్రమాణాలు అందించడమే ప్యూర్ - క్యూర్ - రేర్" అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలు ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా అభివృద్ధి, సంక్షేమ పథకాలను మరింత వేగంగా ముందుకు తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ మీడియా సమావేశంలో గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, మాజీ ఎమ్మెల్యే కొండ బాల కోటేశ్వర్ రావు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రామనాథం, మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత, వైస్ చైర్మన్ కోన దని కుమార్ మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మిరియాల వెంకటరమణ, నూతనంగా గెల్చిన కౌన్సిలర్లు పాల్గొన్నారు.



## కళాకారుల సంఘం ఆధ్వర్యంలో మఠాధిపతికి సన్మానం



○ వృత్తి భజన కళాకారుల సంఘం అధ్యక్షులు ఎంపీ గురవయ్య

బ్రహ్మంగారి మఠంజర్నలిస్ట్ ఫైల్): ప్రముఖ పుణ్యక్షేత్రమైన వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయ నికి నూతన మఠాధిపతులుగా ఎన్నికైన సందర్భంగా వృత్తి కళాకారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎంపీ గురవయ్య తో కలిసి మైదుకూరు నియోజకవర్గ వృత్తి కళాకారుల సంఘం నియోజకవర్గ ఉపాధ్యక్షులు మున్నిల్లి గురు ప్రసాద్ ఆధ్వర్యంలో వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయానికి నూతన, 12వ మఠాధిపతులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన శ్రీ శ్రీ శ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వామి వారికి ఆయనకు పూలమాలతో సాలవులతో సత్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా గురువులైన శ్రీ శ్రీ వీర భోగ వసంత వెంకటేశ్వర స్వామి పెద్ద కుమారుడు శ్రీ శ్రీ శ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వామి వారి మా మఠాధిపతులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఆయనకు మా మా వృత్తి కళాకారుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి ఆయనను ఆశీస్సులను పొందడం జరిగిందని మా కళాకారులను స్వాములవారు ఎప్పటికీ ప్రోత్సహించాలని కోరామన్నారు ఈ సందర్భంగా మఠాధిపతులు వీర ధర్మజ వెంకటాద్రి స్వాములవారు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా కళాకారు వారి కళలను ఎప్పటికీ మరువలేని ప్రజల్లో ఆనాటి నుండి నేటి వరకు ఇప్పటికీ ప్రజల్లో చిరస్థాయిగా కళాలను నిలిచిపోయే ఎప్పటికీ కళాకారులకు మా ఆశీస్సులు వారిని అభినందిస్తామని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో, డోలక్ గురయ్య,, వీరమ్మ కక్కయ్య మఠంశిశు బృందం, తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణ దినోత్సవం



అమర్తలూరు (జర్నలిస్ట్ ఫైల్): జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం అమర్తలూరు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమమునకు మండల అధ్యక్షులు రాపర్ల నరేంద్ర కుమార్ ముఖ్యఅతిథిగా హాజరైనారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారిణి డాక్టర్ సంగెపు వెంకటలక్ష్మి మాట్లాడుతూ సంవత్సరమునకు రెండు పర్యాయములు ఒకటవ సంవత్సరము నుండి 19 సంవత్సరంల మధ్య వయస్సుల పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు మ్రింగించడంజరుగుతుందన్నారు. నులిపురుగుల వలన రక్తహీనత , అజీర్ణం వంటి వ్యాధులు వస్తాయన్నారు . ఈకార్యక్రమంనకు మండల తహసిల్దార్ కె.నెహ్రూబాబు మాట్లాడుతూ విద్యార్థులు భోజనానికి ముందు మలవిసర్జన తరువాత చేతులను సబ్బుతో శుభ్రపరుచుకోవాలన్నారు. పోషకాహార విలువలు కలిగిన ఆహార పదార్థములను తీసుకోవాలన్నారు. మండల అభివృద్ధి అధికారి బి. మారుతి శేషమాంబ మాట్లాడుతూ మలవిసర్జన బహిర్గత ప్రదేశంలో చేయరాదన్నారు . భోజనానంతరం ఆల్బెండజోల్ మాత్రలను అందరికీ మ్రింగించడం జరిగిందన్నారు .ఈ కార్యక్రమమునకు వైద్యాధికారి డాక్టర్ ఆకురాతి శ్రీనివాసరావు , పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.నిరీక్షణ రావు, ఆరోగ్య విస్తరణాధికారి కొల్లి శ్రీనివాసరెడ్డి , డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ చేబ్రోలు ధనుంజయ , పర్యవేక్షకులు పుట్టగుంట శ్రీనివాసరావు ,హెల్త్ అసిస్టెంట్ మేకా శంకరప్రసాద్, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

## విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ



మంగళగిరి( జర్నలిస్ట్ ఫైల్): మంగళగిరి వీవర్స్ కాలనీ నగరపాలక సంస్థ హైస్కూల్లో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఇందిరానగర్ యూపీహెచ్సీ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు వేశారు. ముఖ్యఅతిథిగా టీడీపీ గుంటూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు హాజరై విద్యార్థులకు మాత్రలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పోతినేని మాట్లాడారు. ప్రభుత్వం ఆరోగ్యవంతమైన సమాజం కోసం, పిల్లల మంచి ఆరోగ్యం కోసం నులిపురుగుల నిర్మూలనకు దేశవ్యాప్తంగా ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేపట్టిందన్నారు. చిన్నపిల్లలు రక్తహీనత, నీరసం, కడుపునొప్పి, వాంతులు, వికారం వంటి సమస్యల బారిన పడుతున్నారన్నారు. పిల్లల సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రభుత్వం కార్యక్రమం చేపట్టిందన్నారు. మాత్రలు పంపిణీ చేయడంతో పాటు విద్యార్థులు భోజనానికి ముందు, టాయిలెట్స్ కు వెళ్ళిన తర్వాత చేతులు శుభ్రపరచుకోవటం వంటి ఆరోగ్య సూత్రాలను హెల్త్ సెంటర్ వైద్యులు డాక్టర్ అనూష పిల్లలకు తెలియజేయడం అభినందనీయమన్నారు. హైస్కూల్లో ఎనిమిది వందల మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారన్నారు. విద్యార్థులు వైద్యుల సూచనలను, ఆరోగ్య సూత్రాలను పాటిస్తూ క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి సమాజం గౌరవించే వ్యక్తులుగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఎమ్ఓ డాక్టర్ సుజాత, హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ అనూష, మలేరియా సబ్ యూనిట్ అధికారి ఏ శ్రీమన్నారాయణ, హైస్కూల్ హెచ్ఎం వెంకటేశ్వరరావు, హెల్త్ సెంటర్, మలేరియా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జెఈఈ మెయిన్స్‌లో మెరిసిన ఆణిముత్యం



బ్రహ్మంగారిమఠం (జర్నలిస్ట్ ఫైల్): బ్రహ్మంగారిమఠం మండలం టౌన్ పరిధిలోని స్థానిక వీరనారాయణపురం కు చెందిన లింగాలదిన్నె జగన్ మోహన్ రెడ్డి ధనలక్ష్మి వారి కుమారుడు మోజిత్ సింహా రెడ్డి(కుడి వైపు) జేఈఈ మెయిన్స్ ఫలితాలలో 98.10 శాతం మార్కులతో తమ ప్రతిభను కనబర్చటం పట్ల బ్రహ్మంగారి మఠం మండల ప్రజలతో పాటు బంధువులు స్నేహితులు శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పదవ తరగతి ఫలితాల్లో కూడా మంచి ప్రతిభ కనబరచడం జరిగింది. ప్రస్తుతం ఆ విద్యార్థి బీరం శ్రీధర్ రెడ్డి విద్యాసంస్థలలో విద్యను అభ్యసిస్తున్నాడు.

# సంక్షేమ పాలనకు నిదర్శనం ముఖ్యమంత్రి సహాయనిధి

○ రూ.24 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు(జర్నలిస్ట్ ఫైల్) : ఆంధ్రప్రదేశ్ లోని ప్రజలకు అండగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న సంక్షేమ పాలనకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఓ నిదర్శనమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి అన్నారు. మంగళవారం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన రూ. 24.00 లక్షల విలువైన చెక్కులను నియోజకవర్గంలోని టీడీపీ కార్యాలయంలో 34 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి అనేది కేవలం ఒక ఆర్థిక సహాయం మాత్రమే కాదని, ఇది పేదల పాలిట ఒక భరోసా అని అన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఒక్కసంవత్సరంలోనే రూ. 400కోట్లకు పైగా ఆర్థిక సహాయం అందించి వేలాది మంది పేదల జీవితాల్లో వెలుగులు నింపారని ఆమె గుర్తుచేశారు. వైద్య చికిత్సలకు నిధులు లేక ఇబ్బందులు పడుతున్న వారికి, ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన వారికి, నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సాయం అందుతుందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి చెప్పారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ఇప్పటి వరకు 6.29 కోట్లకు పైగా ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు మంజూరు చేయించామని, నియోజకవర్గ ప్రజలకు సహాయం చేయటానికి తాము సిద్ధంగా ఉంటామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు.

# ఉగాది గృహ లక్ష్యాలు పూర్తి చేయాలి : కలెక్టర్ అన్సారియా

○ గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించిన కలెక్టర్



ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్): ఉగాది నాటికి నిర్దేశిత గృహ లక్ష్యాలు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. గృహ నిర్మాణం, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పనులపై కలెక్టర్ కార్యాలయం నుండి మంగళవారం మండల ప్రత్యేక అధికారులు, ఎం.పి.డి.ఓలతో వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లడుతూ ఉగాది నాటికి జిల్లాలో 22,952 గృహాలు పూర్తి చేయాలని లక్ష్యంగా ఉందన్నారు. దీనిని పూర్తి చేయుటకు మున్సిపల్ కమిషనర్ లు, మండల ప్రత్యేక అధికారులు, ఎం.పి.డి.ఓలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని స్పష్టం చేశారు. రోజు వారి, వారం వారీగా లక్ష్యాలు నిర్దేశించుకుని పూర్తి చేయాలని ఆదేశించారు. లబ్ధిదారులకు అదనపు ఆర్థిక సహాయం అందించడం జరిగిందని, ఉపాధి హామీలో 95 రోజులు చేసుకునే అవకాశం ఉందని అన్నారు. బిల్లుల చెల్లింపు వెంటనే జరుగుతుందని తెలిపారు. లబ్ధిదారులకు స్పష్టంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఇళ్ళ నిర్మాణాన్ని మధ్యలో ఆపి వెళ్ళిన కాంట్రాక్టర్ లు ఉంటే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. గృహ నిర్మాణం వలన ఒక లబ్ధిదారుకు సొంత ఇంటి కల నెరవేరుతుందని గ్రహించాలని, అందులో సంతృప్తి పొందాలని హితబోధ చేశారు. పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్ లోనూ వివిధ విభాగాలలో ప్రజల అభిప్రాయాలు సానుకూలంగా కొన్ని మండలాల్లో కనిపించడం లేదని వాటిని తక్షణం చక్కదిద్దుకోవాలని ఆదేశించారు. లబ్ధిదారులతో సక్రమంగా ప్రవర్తించడం, సరైన మార్గదర్శకత్వం వహించాలని సూచించారు. పి.యం.ఏ.వై 2.0 క్రింద యూనిట్ ఖరీదు రూ. 2.50 లక్షలతో 1755 గృహాలు మంజూరు చేయడం జరిగిందని ,వాటిలో 262 మాత్రమే ప్రారంభించారని, మిగిలినవి వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు.

**ఉపాధి హామీ పనులు పూర్తి చేయాలి**

మంజూరైన ఉపాధి హామీ పనులు మార్చి 31 నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పనుల్లో రాజీ పడరాదని స్పష్టం చేశారు. ఎం.పి.డి.ఓ లు క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేయాలని ఆదేశించారు. ఉపాధి హామీ పనులను పూర్తి చేయడం సంబంధిత ఇంజనీర్లదే బాధ్యత అని స్పష్టం చేశారు.

అన్ని మండలాల్లో మంజూరు చేసిన వ్యక్తిగత, సామాజిక మరుగుదొడ్లు, అంగన్వాడీ కేంద్రాలలో తాగు నీటి సౌకర్యాలు కల్పన ఫిబ్రవరి 28 నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. చేబ్రోలు, దుగ్గిరాల, తెనాలి మండలాల్లో ప్రగతి బాగా మెరుగు పడాలని స్పష్టం చేశారు. గ్రామ స్థాయి పారిశుధ్య కమిటీల సమావేశం తరచూ పెట్టాలని తద్వారా గ్రామ పారిశుధ్యంపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇంటి పన్ను వసూలు చేయాలని సూచించారు. స్వచ్ఛ రథాలు అన్ని మండలాల్లో ప్రారంభించాలన్నారు.

గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ జె.వి.ఎస్.ఆర్.కె ప్రసాద్ మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లోను, ఫిరంగిపురం, ప్రత్తిపాడు, కొల్లిపర, తాడికొండ, కాకుమాను, పెదనందిపాడు, గుంటూరు మండలాల్లో ప్రగతి మెరుగు పడాలని అన్నారు. బి.సి, ఎస్.సి లబ్ధిదారులకు రూ. 50వేలు, ఎస్.టి లబ్ధిదారులకు రూ. 75 వేలు అదనపు సహాయం అందించడం జరిగిందని చెప్పారు. అన్ని పథకాల కింద గృహాలకు చెల్లింపులు జరుగుతున్నాయని తెలిపారు. గృహ నిర్మాణ దశలను త్వరగా పూర్తి చేయడం ద్వారా ప్రగతి పొందవచ్చని చెప్పారు. ఉపాధి హామీ కింద 2.88 లక్షల పని దినాలు కల్పించవచ్చని అన్నారు.

జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.శంకర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం మార్చి 31తో ముగుస్తుందని, ఏప్రిల్ 1వ తేదీ నుండి జి రామ్ జి పథకం ప్రారంభం అవుతుందన్నారు. ఉపాధి హామీ పథకం మార్చి 31తో ముగుస్తుండటం వలన పనులు విధిగా మార్చి 31 నాటికి పూర్తి కావాల్సిందేనని చెప్పారు.

ఈ సమావేశంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి జి.శ్రీనివాస్, గ్రామీణ నీటి సరఫరా విభాగం పర్యవేక్షక ఇంజనీర్ కె.కళ్యాణ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# నులిపురుగులు బాలలను శక్తిహీనులుగా మారుస్తాయి : కలెక్టర్ కృతిక శుక్లా



వినుకొండ (జర్నలిస్ట్ ఫైల్ ) : నులిపురుగులు బాలలను శక్తి హీనులుగా మార్చి అన్నివిధాలా ఆరోగ్యాన్ని క్షీణింపజేస్తాయని పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా తెలిపారు. వినుకొండలో డా బి ఆర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో జరిగిన డీవార్మింగ్ డే కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు . 1-19 ఏళ్ల వయసు వారందరికీ ఆల్బెండజోల్ మాత్రలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారులు ఎక్కువగా మట్టిలో ఆడుకో వడం, చేతులు పరిశుభ్రం చేసుకోకపోవ డంతో ఈ పురుగులు శరీరంలోకి ప్రవేశిస్తాయి. దీంతో ఆరోగ్యం క్షీణిస్తుంది. 50 శాతానికి పైగా చిన్నారులు ఏదొక రకం నులిపురుగుల బారిన పడి రక్తహీనతకు, అనారోగ్యానికి గురవుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి కావున, జిల్లాలలో 1 నుంచి 19 సంవత్సరాల వయసు కలిగిన బాలబాలికలందరూ ఆల్బెంజోల్ మాత్రలను తీసుకొని ఈ కార్యక్రమమును జయప్రదం చేయవలసిందిగా కోరారు. మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత అల్బెండజోల్ మాత్ర తీసుకోవాలని, 1 నుంచి 5 ఏళ్లలోపు ఉన్న వారికి సగం మాత్ర గ్లాసు నీటిలో కరిగించి తాగించాలి. 6 నుంచి 19 ఏళ్లలోపు వారు ఒక్క మాత్రను మింగాలి. మధ్యాహ్నం భోజనమైన అ-రగంట తర్వాత ఈ మాత్రలు వేసుకోవాలని సూచించినారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్. బి .రవి మాట్లాడుతూ ఈ వ్యాధి వలన కలిగే అనారోగ్యాలను తెలియజేసినారు ముఖ్యంగా పిల్లలలో ఈ నులిపురుగుల వలన రక్తహీనత, నీరసం, ఆయాసం, ఎదుగుదల లోపించడం, మల మూత్ర విసర్జన ప్రదేశాల్లో దురద, చర్మంపై ఎర్రని దద్దులు, దురదరావడం, బరువు తగ్గడం, పోషకాహార లోపం, కడుపునొప్పి, వాంతులు, విరేచనాలు, మలంలో రక్తం పడడం, జ్వరం, తలనొప్పి ఉండడం, ఆకలి తగ్గడం వంటి లక్షణాలు వీటి ద్వారా కలు గుతాయి. నులి పురుగులు శరీరంలోకి ప్రవేశించకుండా ఉండేందుకు భోజనానికి ముందు, ఆటలు ఆడిన తర్వాత, మల విసర్జన తర్వాత చేతులు సబ్బుతో శుభ్రం చేసుకోవాలి చేసుకోవాలని తెలియజేసినారు జిల్లాలలో 1 నుంచి 19 సంవత్సరాల వయసు కలిగిన బాలబాలికలందరూ ఆల్బెంజోల్ మాత్రలను తీసుకొని 100% లక్ష్యాలను పూర్తిగా సాధించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి మధులత తదితరులు పాల్గొన్నారు.

# ప్రారంభమైన ఆర్మీ అగ్నివీర్ రిక్రూట్మెంట్ ర్యాలీ

○ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండు రాష్ట్రాల పురుష అభ్యర్థులకు అగ్నివీర్ రిక్రూట్మెంట్ ర్యాలీ

○ అగ్నివీర్ రిక్రూట్మెంట్ ర్యాలీ 8,598 మంది అభ్యర్థులు



ఉమ్మడి గుంటూరు జిల్లా బ్యూరో (జర్నలిస్ట్ ఫైల్): గుంటూరు జిల్లా ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఇండియన్ ఆర్మీ అగ్నివీర్ రిక్రూట్మెంట్ ర్యాలీ సోమవారం అర్ధరాత్రి 12గంటల నుంచి ప్రారంభం అయింది. జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ సోమవారం అర్ధరాత్రి ఆర్మీ రిక్రూటింగ్ అధికారులతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఆర్మీ అగ్నివీర్ రిక్రూట్మెంట్ ర్యాలీ ఫిబ్రవరి 27వ తేదీ వరకు జరుగుతుంది.

నాగార్జున విశ్వవిద్యాలయంలో ఉన్న 4 వందల మీటర్ల సింథటిక్ ట్రాక్ సిద్ధం చేశారు. ఎంపిక ప్రక్రియ రాత్రి సమయంలోనే చేపట్టనున్నందున ఫ్లడ్ లైట్స్ ఏర్పాటు చేశారు. శారీరక కొలతల పరీక్షలు, వైద్య పరీక్షలకు ఇండోర్ బాడ్మింటన్, జిమ్ భవనాలను సిద్ధం చేశారు. సింథటిక్ ట్రాక్ కు ఆనుకుని శారీరక ధారుఢ్య పరీక్షలు, డ్రగ్ పరీక్షలు, అభ్యర్థుల హాజరు, వేచి ఉండు స్థలం, మొబైల్ టాయిలెట్స్ తదితర అవసరమైన ఏర్పాట్లు చేశారు. వైద్య శిబిరాలు, అంబులెన్స్ లు అందుబాటులో పెట్టారు. అత్యవసర మందులు, అత్యవసర సమయంలో అధునాతన వైద్య సేవలు అందుటకు అంబులెన్సులు ఏర్పాటుతో పాటు హృద్రోగ నిపుణులు, ఎముకల నిపుణులను సిద్ధంగా చేశారు. లాబ్ టెక్నీషియన్ సేవలు కూడా అందుబాటులో ఉంచుతున్నారు.

పారిశుధ్య నిర్వహణకు తగిన సిబ్బందిని ఏర్పాటు చేశారు. ముందస్తు చర్యగా అగ్నిమాపక శకటాలు సిద్ధంగా పెట్టారు. పోలీస్ బందోబస్తు, అవసరమైన చోట బారికేడింగ్ ఏర్పాటు చేశారు.

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన పురుష అభ్యర్థులకు నిర్దేశించిన ర్యాలీ అని ఆర్మీ రిక్రూటింగ్ డైరెక్టర్ కల్నల్ రజత్ సువర్ణ చెప్పారు . మొత్తం 8,598 మంది అభ్యర్థులు పాల్గొంటున్నారని అన్నారు. అభ్యర్థులు ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందన్నారు. అగ్నివీర్ జనరల్ డ్యూటీ, టెక్నికల్, క్లరికల్/స్టోర్ కీపర్, ట్రేడ్స్ మెన్ తదితర విభాగాలలో 10వ తరగతి, 8వ తరగతి విభాగాలలో అగ్నివీర్ రిక్రూట్మెంట్ జరుగుతుందని చెప్పారు. అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ వివిధ దశలలో జరుగుతుందని చెప్పారు. మొదటగా నాగార్జున విశ్వ విద్యాలయంలో గల సింథటిక్ ట్రాక్ పై 1.60 కిలో మీటర్ల పరుగు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రాత్రి 2 నుండి ఉదయం 5 గంటల వరకు పరుగు పరీక్షలు జరుగుతాయని, ఈ సమయంలో అంతరాయం లేని విద్యుత్ అవశ్యం అన్నారు. అభ్యర్థులు స్పైక్ షూ లేదా కనీసం సాధారణ షూ ధరించడం మంచిదని కోరారు. తరువాత శారీరక పరీక్షలలో భాగంగా పుల్ అప్స్, జిగ్ జాగ్, 9 అడుగుల లాంగ్ జంప్ తదితర అంశాలలో పరీక్షించి అందులో ఎంపికైన వారికి ఎత్తు, బరువు తదితర శారీరక కొలతల పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు. అందులో ఎంపికైన వారికి పేరాగ్రాఫ్ రాయించడం జరుగుతుందన్నారు. అనంతరం డ్రగ్ పరీక్షలు, మెడికల్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని వివరించారు. అభ్యర్థులు వారికి నిర్దేశించిన సమయంలో రిక్రూట్మెంట్ ప్రదేశానికి చేరుకోవాలని చెప్పారు. పరుగు ప్రక్రియ అర్ధ రాత్రి 12 గంటలకు ప్రారంభం అవుతుందన్నారు. అభ్యర్థుల శరీరంపై ఎక్కడా ఐదు సెంటిమీటర్లు మించి టాటూలు ఉండరాదని, అయితే గిరిజన తెగలకు మాత్రం వారి ఆచారాల మేరకు వెసులుబాటు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. తుది పరీక్షలలో ఎంపికైన అభ్యర్థులకు రెండు, మూడు నెలల తర్వాత సులభ మెడికల్ పరీక్షలు నిర్వహించి, నియామకం చేయడం జరుగుతుందని చెప్పారు. ఎంపికైన అభ్యర్థులకు వారు రిజిస్టర్ చేసుకున్న ఇ-మెయిల్ కు నియామక ఉత్తర్వులు పంపించడం జరుగుతుందన్నారు.

జిల్లా సైనిక సంక్షేమ అధికారిని సమన్వయ అధికారిగా నియమించారు.

## హజ్ హౌస్ విశ్వాసానికి ప్రతీక



○ అమరావతిలో పది ఎకరాల్లో నిర్మించండి

○ కడపలో హజ్ హౌస్ ను మైనారిటీల కాంపిటేటివ్ శిక్షణకు ఉపయోగించండి

○ 2024 ముందు హజ్ వెళ్లిన వారికీ సబ్సిడీ అందించండి

○ హజ్ యాత్రికులకు లక్ష కేటాయించినందుకు ధన్యవాదాలు

○ అసెంబ్లీలో మైనారిటీల కోసం గళం వినిపించిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్

గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్): మైనారిటీల సంక్షేమం, అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తోన్న గుంటూరు తూర్పు శాసనసభ్యులు, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అసెంబ్లీ వేదికగా హజ్ యాత్రికుల భద్రత, సౌకర్యాలపై గళం వినిపించారు. మంగళవారం అసెంబ్లీలో ఎమ్మెల్యే నసీర్ మాట్లాడారు. తమ జీవిత కాలంలో హజ్ యాత్రకు ఒక్కసారైనా వెళ్లాలనే సంకల్పం మైనారిటీలదని చెప్పారు. హజ్ యాత్రకు వెళ్లే వారి ఆశలకు మద్దతుగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో ఒక్కొక్కరి లక్ష రూపాయలు అందించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్యే నసీర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఏడాది హజ్ యాత్రకు వెళ్లిన 544 మందికి ఒక్కొక్కరి లక్ష రూపాయలు మంజూరు చేయడం మంచి విషయమని చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో హజ్ హౌస్ నిర్మించిన ఘనత చంద్రబాబు నాయుడుదేనన్నారు. 2014 రూ.13 కోట్లతో 52 అడుగుల విస్తీర్ణంలో కడపలో హజ్ హౌస్ నిర్మించారని, అయితే గత వైసీపీ ప్రభుత్వం కరోనా సమయంలో ఆ భవనాన్ని ఉపయోగించుకుందని తెలిపారు. అనంతరం భవనాన్ని పూర్తి నిర్లక్ష్యం చేసిందని వివరించారు. ఈ క్రమంలో మైనారిటీ విద్యార్థులు కాంపిటేటివ్ పరీక్షల కోసం కడపలో హజ్ హౌస్ ఉపయోగించాలని కోరారు. అమరావతి రాజధాని ప్రాంతంలో హజ్ హౌస్ నిర్మాణం చేపట్టాలని, దీని కోసం పది ఎకరాల స్థలం కేటాయించాలని విన్నవించారు. దీంతోపాటు ఇస్లామిక్ రీసెర్చ్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. 2024 ముందు హజ్ యాత్రకు వెళ్లిన వారికి అప్పటి వైసీపీ ప్రభుత్వం కనీసం సబ్సిడీ కూడా ఇవ్వలేదని, ఒక్కొక్కరికి రూ.60 వేలు అందించాల్సి ఉందని తెలిపారు. వెంటనే ఈ నిధులు కూడా విడుదలయ్యేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విన్నవించారు.

## బ్రూనో-కర్పూరి ఠాకూర్ వర్ధంతి సభ



మంగళగిరి,(జర్నలిస్ట్ ఫైల్): సర్వే జనా సుఖినో భవంతు సంస్థ ఆధ్వర్యంలో ప్రముఖ శాస్త్రవేత్త జియోర్దానో బ్రూనో, భారతరత్న కర్పూరి ఠాకూర్ వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు. పాత మంగళగిరి ఎన్‌సీసీ రోడ్డులో రేఖా కృష్ణార్జునరావు నివాసంలో ఈ కార్యక్రమం జరిగింది. వక్తలు బ్రూనో శాస్త్రీయ దృక్పథం, సత్యాన్వేషణలో ఆయన చూపిన ధైర్యం, విశ్వంపై చేసిన పరిశోధనలను స్మరించుకున్నారు. అలాగే కర్పూరి ఠాకూర్ సామాజిక న్యాయం కోసం చేసిన సేవలు, పేదల పక్షాన తీసుకున్న నిర్ణయాలను కొనియాడారు. డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు మాట్లాడుతూ, బ్రూనో సత్యం కోసం ప్రాణత్యాగం చేసిన వ్యక్తి అని, యువత శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించాలన్నారు. కర్పూరి ఠాకూర్ నాయకత్వం సమానత్వానికి ఆదర్శమని చెప్పారు. మంచా విజయమోహన్ రావు మాట్లాడుతూ, మహనీయుల జీవిత చరిత్రలు విద్యార్థులకు మార్గదర్శకమని, సత్యం-క్రమశిక్షణ-కృషి విజయానికి పునాది అని అన్నారు. గుత్తికొండ ధనుంజయ మాట్లాడుతూ, సాహిత్యం, శాస్త్రం సమాజాన్ని చైతన్యపరుస్తాయని, బ్రూనో ఆలోచనలు ప్రపంచానికి వెలుగునిచ్చాయని తెలిపారు. రేఖా కృష్ణార్జునరావు మాట్లాడుతూ, యువతలో విలువలు పెంపొందించి సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొల్పడమే సంస్థ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో గోలి మధు, చిలక దేవి, సిందే బాలకృష్ణ, చిలక శ్రీధర్, సందుపట్ల భూపతి, పిట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. సుమారు 60 మంది హాజరయ్యారు.

## జాతీయ నులిపురుగుల దినోత్సవం



బ్రహ్మంగారిమఠం(జర్నలిస్ట్ ఫైల్): జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా బ్రహ్మంగారిమఠంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది విజయ లక్ష్మి,నరసమ్మ అల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేసి దాని యొక్క ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ముండ్లపాటి చంద్రశేఖర్ అధ్యాపకులు ముడియం గురు స్వప్న వీరలక్ష్మి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

INK OF TRUTH
జర్నలిస్ట్ ఫైల్
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ ఫైల్ దినపత్రిక చందాదారులుగా చేరాలని అనుకుంటున్నారా? అయితే ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి
సర్క్యులేషన్ మేనేజర్
76 61 80 59 68

# కమ్యూనిస్టులు ఖబర్దార్ !



- ఆర్ఎస్ఎస్ శాఖపై దాడి - తీవ్రంగా మండిపడ్డ ఏపీ బీజేపీ చీఫ్ పీవీఎన్ మాధవ్

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** విశాఖపట్నం ఆంధ్రా యూనివర్సిటీ ప్రాంగణంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) సాయంకాల శాఖ నిర్వహణ సందర్భంగా కమ్యూనిస్టులు అకస్మాత్తుగా దాడికి పాల్పడిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపింది. ఈ ఘటనపై ఆంధ్రప్రదేశ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శాంతియుతంగా కొనసాగుతున్న సాయంకాల శాఖ కార్యక్రమాన్ని అడ్డుకుని స్వయం సేవకులపై దాడి చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆయన అన్నారు. ఈ ఘటనకు బాధ్యులైన ప్రతి ఒక్కరిని వెంటనే అరెస్టు చేసి, చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆర్ఎస్ఎస్ ఒక జాతీయవాద సంస్థగా దేశ సేవకే అంకితమై పనిచేస్తోందని, శాంతి–సహనానికి ప్రతీకగా నిలుస్తోందని పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు. అలాంటి సంస్థకు చెందిన స్వయం సేవకులపై దాడి చేయడం కమ్యూనిస్టుల వికృతమైన ఉన్మాదానికి నిదర్శనమని ఆయన విమర్శించారు.దేశ సేవ కోసం ప్రాణాలైనా అర్పించేందుకు సిద్ధంగా ఉండే స్వయం సేవకులపై దాడి చేయడం అత్యంత హేయమైన చర్య అని, ఇది వారి అరాచకత్వానికి పరాకాష్ట అని వ్యాఖ్యానించారు. ఇటువంటి దుర్మార్గ చర్యలకు పాల్పడిన వారిని వదిలిపెట్టబోమని, చట్టపరంగా తగిన రీతిలో బుద్ధి చెబుతామని హెచ్చరించారు. శాంతి భద్రతలు కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# విద్యార్థుల ఆరోగ్య వివరాలతో డిజిటల్ హెల్త్ రికార్డులు



- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడి
- మందడం ఉన్నత పాఠశాల విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రల పంపిణీని ప్రారంభించిన మంత్రి
- డి-వార్మింగ్ డే

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** విద్యార్థుల్లో ఉండే అనారోగ్య సమస్యలు, లోపాలు ప్రాథమిక స్థాయిలోనే గుర్తించి, చికిత్స అందించేందుకు రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం (ఆర్బీఎస్కే) కింద పరీక్షలు నిర్వహిస్తున్నామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు డెవలప్మెంటు డిలేస్, డి–ఫార్మిటిస్, డీసిజెస్, డెఫిషియెన్సీస్ (4–డి) కేటగిరిల వారీగా విద్యార్థులకు పరీక్షలు జరుపుతున్నామని పేర్కొన్నారు తద్వారా లోపాలు ఉన్నట్లు గుర్తించిన వారికి డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ కేంద్రాల ద్వారా ఉచితంగా చికిత్స అందిస్తున్నామని చెప్పారు. పుట్టుకతో వచ్చే క్లెఫ్ట్ క్లబ్బుటు వంటి సమస్యలు కలిగిన వారికి శస్త్రచికిత్సల ద్వారా నయం చేస్తున్నామని తెలిపారు. ప్రతి విద్యార్థికి డిజిటల్ హెల్త్ రికార్డులను తయారుచేస్తున్నామని, అసుపత్రులకు వెళ్లినప్పుడు వారికి గతంలో అందించిన చికిత్స వివరాలు ఆన్లైన్లో కనిపిస్తాయని చెప్పారు.

**1.11 కోట్ల మంది విద్యార్థులకు మాత్రల పంపిణీ :** ఫిబ్రవరి 17 జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం' పురస్కరించుకుని అమరావతిలోని మందడం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రల పంపిణీ రాష్ట్ర వ్యాప్త ప్రారంభ కార్యక్రమం మంత్రి సత్యకుమార్ చేతులమీదగా మంగళవారం జరిగింది ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ మాట్లాడుతూ ఏడాది నుంచి 19 ఏళ్లలోపు ఉన్న రాష్ట్రంలోని 1,11,63,762 మందికి ఆల్బెండజోల్ మాత్రలను ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఏడాది నుంచి ఐదేళ్లలోపు పిల్లలు రాష్ట్రంలో 23,09,699 మంది ఉన్నారని పేర్కొన్నారు. మిగిలిన వారు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, కళాశాలల్లో చదువుతున్నారని తెలిపారు.కొందరు బడి బయట ఉన్నారన్నారు మహిళా, శిశు సంక్షేమ, ఇతర శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. మట్టి ద్వారా వ్యాపించే నులి పురుగులవల్ల రక్తహీనత, శారీరక ఎదుగుదల లోపం, కడుపు నొప్పి, బలహీనతకు నులిపురుగులు దోహదం చేస్తున్నాయని తెలిపారు. వీటివల్ల ఆకలి లేకపోవడం, కడుపునొప్పి, వికారం, వాంతులు, విరేచనాలు, బరువు తగ్గడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు ఇది ప్రజారోగ్య సమస్యగా మారుతోందని ఆందోళన వ్యక్తంచేశారు ఆల్బెండజోల్ మాత్రలు తీసుకోవడం ద్వారా రక్తహీనత అదుపులోనికి వస్తుందని చెప్పారు. స్వర్ణాంధ్ర, హెల్దీ, వెల్దీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్ లక్ష్యాన్ని సాదించాలంటే విద్యార్థులు ఆరోగ్యవంతులుగా ఉండాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతకు ప్రాధాన్యమివ్వాలని విద్యార్థులకు సూచించారు.

## ముఖ్యమంత్రి పర్యటన కోసం ఏర్పాట్ల పరిశీలన



**వినుకొండ,(జర్నలిస్ట్ ఫైల్ ) :** ఈ నెల 21 వినుకొండ పట్టణంలో జరగనున్న స్వచ్ఛ–ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాల్గొననున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా స్థానిక జూనియర్ కళాశాల లోని హెలిప్యాడ్ స్థలాన్ని, ఎన్ ఎస్ పి కాలనీ గ్రౌండ్ లో జరగనున్న సభాస్థలి, స్థానిక కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రంలోని బయో మెడికల్ వేస్ట్ స్టోరేజ్ గదిని పరిశీలించారు. అనంతరం వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ మధులత, రెవెన్యూ, పోలీస్, ఆరోగ్య శాఖ, విద్యుత్, పురపాలక శాఖ అధికారులు పాల్గొన్నారు.

# తిరుమల లడ్డూ కల్తీపై వైసీపీ దొంగ ఏడుపు : మంత్రి అచ్చెన్నాయుడు

- సిగ్గుపడాల్సింది పోయి ఎదురుదాడి చేస్తున్న వైసీపీ నేతలు
- లడ్డూ కల్తీ నిజం...అప్పటి టీటీడీ చైర్మన్ సుబ్బారెడ్డే కల్తీ జరిగిందని అంగీకారం
- హెరిటేజ్పై ఆరోపణలు - ఆధారాలు ఎక్కడ? కల్తీతో సంబంధం లేని సంస్థను లాగి దృష్టి మళ్లింపు
- హిందూ సంప్రదాయాలపై మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి లేదు
- నిజం దాగదు, బాధ్యులపై చర్యలు తప్పవని మండలిలో హెచ్చరించిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** మంగళవారం శాసనమండలిలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వైసీపీ ఎమ్మెల్సీలపై, ఆ పార్టీ నేతలపై ఆగ్రహంతో విరుచుకుపడ్డారు. తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిందని అప్పటి టీటీడీ చైర్మన్ స్వయంగా ఒప్పుకున్న వాస్తవాన్ని దాచిపెట్టి, సిగ్గుపడాల్సింది పోయి వైసీపీ నేతలు కూటమి ప్రభుత్వంపై ఎదురు దాడులు చేయడం, సంబంధం లేని హెరిటేజ్ సంస్థపై ఆరోపణలు చేయడం దారుణమని ఆయన మండిపడ్డారు. కల్తీ జరిగిందని ఒప్పుకున్న తర్వాత కూడా బాధ్యత నుంచి తప్పించుకోవడానికి కుట్ర రాజకీయాలు చేయడం వైసీపీ తీరుకు నిదర్శనమన్నారు. మాజీ టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి స్వయంగా లడ్డూ కల్తీ విషయాన్ని ఒప్పుకున్నారు అనే నిజాన్ని ప్రజలు మరచిపోరన్నారు. అయినా ఈ రోజు అదే వైసీపీ నేతలు దాన్ని మళ్లించేందుకు కొత్త ఆరోపణలు తీసుకురావడం, నిజాలను వక్రీకరించడం అత్యంత ఖండనీయం అని పేర్కొన్నారు. ఆధారాలు లేని ఆరోపణలతో ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీయాలనుకోవడం రాజకీయ దిగజారుడుతనం అని విమర్శించారు. హెరిటేజ్ ఇష్యూపై వైసీపీ చేస్తున్న ఆరోపణలకు ఒక్క ఆధారం అయినా చూపించగలరా? అని మంత్రి సూటిగా ప్రశ్నించారు. కల్తీతో ఎలాంటి సంబంధం లేని హెరిటేజ్ సంస్థ పేరును లాగడం ద్వారా అసలు అంశం నుంచి ప్రజల దృష్టిని మళ్లించాలనే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఆధారాల్లేని ఆరోపణలు చేస్తే చట్టపరంగా, నైతికంగా సమాధానం చెప్పాల్సిందే అని హెచ్చరించారు.

అదే విధంగా, వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తిరుమల శ్రీవారి ఆలయానికి వెళ్లి డిక్లరేషన్ ఎందుకు ఇవ్వడం లేదు? అని మంత్రి ప్రశ్నించారు. హిందూ సంప్రదాయాలపై మాట్లాడే నైతిక హక్కు వైసీపీకి లేదని, ఎందుకంటే హిందువుల మనోభావాలను దెబ్బతీసింది ఎవరో రాష్ట్ర ప్రజలందరికీ స్పష్టంగా తెలుసు అని వ్యాఖ్యానించారు. తిరుమల తిరుపతి దేవస్థానాలు వంటి పవిత్ర సంస్థల ప్రతిష్ఠను దెబ్బతీయడానికి వైసీపీ చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు ఎప్పటికీ క్షమించరని మంత్రి హెచ్చరించారు.

తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిందని ఒప్పుకున్న వాస్తవం నుంచి తప్పించుకునే ప్రయత్నాలు ఎంత చేసినా నిజం దాగదని, బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

# రక్షణ రంగ పరిశోధనలకు అధిక ప్రాధాన్యం

- క్వాంటమ్ నావిగేషన్ సిస్టం అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి పెట్టండి
- ఎస్ఆర్ఎం అధ్యాపక బృందాన్ని అభినందించిన డీఆర్డీవో చైర్మన్



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** ఎస్ఆర్ఎం విద్యా సంస్థల గ్రూప్ రీసెర్చ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆచార్య డి నారాయణరావు పర్యవేక్షణలో ఏపీ ఎస్ఆర్ఎం వర్సిటీ పరిశోధక అధ్యాపక బృందంతో ప్రత్యేకంగా సమావేశమైన డీఆర్డీవో ఛైర్మన్ డాక్టర్ ఎస్వీ కామత్ రీసెర్చ్ ప్రాజెక్టులపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఆధ్యాపక బృందం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించిన పలు రీసెర్చ్ ప్రాజెక్టులపై ఛైర్మన్ సానుకూలంగా స్పందించి వర్సిటీ ప్రొఫెసర్లను అభినందించారు. సమగ్ర పరిశోధనలకు నిలయమైన యూనివర్సిటీగా ఏపీ ఎస్ఆర్ఎం వర్సిటీని తీర్చిదిద్దే లక్ష్యంతో ఉన్నామని ఆచార్య నారాయణరావు, వైస్ ఛాన్సలర్ ఆచార్య సతీష్ కుమార్లు వివరించారు. ఆనంతరం యూనివర్సిటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ పి. సత్యనారాయణన్ అధ్యక్షతన జరిగిన అధ్యాపక బృంద సమావేశంలో పలువురు ప్రొఫెసర్లు తమ పరిశోధక ప్రాజెక్టుల గురించి డీఆర్డీవో చైర్మన్ కామత్ కు వివరించారు.

జీపిఎస్ అవసరం లేకుండా జామింగ్ లేదా స్పూఫింగ్ కు గురికాని క్యాంటమ్ నావిగేషన్ సిస్టమ్ అభివృద్ధిపై డాక్టర్ జతీస్ కుమార్ దాస్ బృందం వివరించింది. అదేవిధంగా క్వాంటమ్ సెన్సార్ల అభివృద్ధి పైనా పరిశోధనల గురించి వివరించారు. స్పందించిన డాక్టర్ కామత్ క్యాంటమ్ నేవిగేషన్ సిస్టమ్ కు ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ఆదరణ పెరిగిందనీ, రక్షణ రంగాలు కూడా దీని కోసం ఎదురు మాస్తున్నాయని పేర్కొంటూ ఈ దిశలో ఎస్ఆర్ ఎం వర్సిటీ క్యాంటమ్ నేవిగేషన్ సిస్టం పై పరిశోధనలు చేయడం అభినందనీయమన్నారు. క్షిపణుల కోసం హై ఎనర్జీ మెటీరియల్స్ అభివృద్ధిపై దృష్టి సారించి డీఆర్డీవో శాస్త్రవేత్తల సహకారం తీసుకోవాలని వర్సిటీ రీసెర్చ్ డీన్ ఆచార్య రంజిత్ కు సూచించారు. తీవ్ర ఉష్ణోగ్రత ఆనువర్తనాల కోసం సోడియం అయాన్ బ్యాటరీల అభివృద్ధిపై వివరించిన డాక్టర్ సుర్జీత్ సాహును కూడా చైర్మన్ అభినందించారు. ఎత్తు ఎక్కువ ఉన్న ప్రాంతాల్లో మైనస్ 30 డిగ్రీల వాతావరణ పరిస్థితుల్లో కూడా పనిచేసి సోడియం అయాన్ బ్యాటరీలను అభివృద్ధి చేయాలని సూచించారు. సాలెడ్ ప్రొపెల్లెంట్స్ ఆరోగ్యాన్ని పర్యవేక్షించే స్మార్ట్ ఫైబర్ సెన్సార్లపై ప్రొఫెసర్ మంగళమ్ పల్లి కిరణ్ ప్రదర్శించిన రీసెర్చ్ ప్రాజెక్టు పైనా డీఆర్డీవో చైర్మన్ ఆసక్తి కనబరిచారు. రీసెర్చ్ ప్రాజెక్టులకు అవసరమైన సహకారం కోసం డీఆర్ డీవో ప్రయోగశాల డైరెక్టర్ ను సంప్రదించాలని డాక్టర్ కామత్ వర్సిటీ బృందానికి సూచించారు.

భారత్ రక్షణ రంగంలో అభివృద్ధి సాధించాలంటే పరిశోధక విద్యాసంస్థలు, పరిశ్రమలు, అంకుర సంస్థలు కలిసి పనిచేసే నూతన జాతీయ నమూనా అవసరమని డాక్టర్ కామత్ అభిప్రాయపడ్డారు. సైబర్ సెక్యూరిటీ, అన్మెన్డ్ ఏరియల్ వెహికల్స్, స్పేస్ సెట్యుయేషనల్ అవేర్నెస్, క్వాంటం కంప్యూటింగ్ వంటి రంగాలపై డీఆర్ డీవో ప్రత్యేకంగా దృష్టి సారిస్తోందని పేర్కొన్నారు. ఏపీ ఎస్ఆర్ఎం. యూనివర్సిటీ ప్రెసిడెంట్ డాక్టర్ సత్యనారాయణన్ మాట్లాడుతూ, తమ విశ్వ విద్యాలయాన్ని కృత్రిమ మేధ, గ్రీన్ హైడ్రోజన్ వంటి రంగాల్లో ప్రపంచ స్థాయి వర్సిటీగా అభివృద్ధి చేయనున్నామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో యూనివర్సిటీ సరిశోధక ఆధ్యాపకులు ఆచార్య వినోద్ కుమార్, డాక్టర్ పార్థసారథి, డాక్టర్ సుజిత్ కల్లూర్, డాక్టర్ మహేష్ రవ్వ తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీలంటే జగన్‌కు చిత్తశుద్ధి లేదు



- సొంత జిల్లా లో కడప హజ్ హౌస్ కు ఒక్క పైసా ఇవ్వలేదు
- మైనారిటీల పట్ల జగన్ వ్యవహార శైలిపై అసెంబ్లీలో విరుచుకుపడ్డ మంత్రి ఫరూక్
- అమరావతిలో సకల సౌకర్యాలతో హజ్ హౌస్, ఇస్లామిక్ సెంటర్ ఏర్పాటు
- విజయవాడ నుంచి హజ్ కు వెళ్లే వారందరికీ రూ. లక్ష ఆర్థిక సాయం
- ప్రశ్నోత్తరాల్లో స్పష్టం చేసిన మైనారిటీ మంత్రి ఫరూక్

**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** మైనారిటీలంటే జగన్ కు ఏమాత్రం చిత్తశుద్ధి లేదని అసెంబ్లీ ప్రశ్నోత్తరాల్లో మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ విరుచుకుపడ్డారు. సొంత జిల్లా కడపలో హజ్ హౌస్ నిర్మాణానికి టిడిపి ప్రభుత్వ హయాంలో రూ. 25 కోట్లు మంజూరు చేసి,రూ.13 కోట్లతో భవన నిర్మాణం, సౌకర్యాలు ఏర్పాటు చేస్తే.. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ పెండింగ్ పనుల పూర్తికి ఒక పైసా కూడా విదల్చలేదని మంత్రి ఎద్దేవా చేశారు. మంగళవారం అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో హజ్ హౌస్ నిర్మాణం, హజ్ యాత్రికులకు ఏర్పాట్లపై గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అడిగిన ప్రశ్నకు మంత్రి ఫరూక్ సమాధానం ఇచ్చారు.

**హైదరాబాద్ హజ్ హౌస్ నిర్మాణం ఇతర రాష్ట్రాలకు ఆదర్శం :** ఉమ్మడి ఏపీలో హైదరాబాద్ నడిబొడ్డున ప్రత్యేకంగా జీవో ఇచ్చి, అసెంబ్లీలో పాస్ చేసి పదకొండు అంతస్తులతో ముంబైలో ఉన్న సెంట్రల్ హజ్ హౌస్ కు ధీటుగా చంద్రబాబు నేతృత్వంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా హజ్ హౌస్ నిర్మించడం, సకల సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అప్పట్లో హైదరాబాదులో ఎంబార్కేషన్ సెంటర్ ఉండేది కాదని, అప్పటి ప్రధాని వాజ్ పేయి గారితో మాట్లాడి,ప్రత్యేక అపాయింట్మెంట్ ఇప్పించి, జస్వంత్ సింగ్ని పిలిపించి కేవలం పది నిమిషాల వ్యవధిలో ఎంబార్కేషన్ సెంటర్ మంజూరు చేయించిన చంద్రబాబు నాయుడు చిత్తశుద్ధి, మైనారిటీ పట్ల ఉన్న నిబద్ధత ను మంత్రి ఫరూక్ గుర్తు చేశారు. నిష్ణాతులైన ఆర్కిటెక్ లతో ప్లాన్ రూపొందించి నిర్మించిన హైదరాబాద్ హజ్ హౌస్ ను ఆదర్శంగా తీసుకొని ఇతర రాష్ట్రాల్లో హజ్ హౌస్ ల నిర్మాణాలు ప్రారంభించారన్నారు.

**జగన్ వ్యవహార శైలిపై ధ్వజమెత్తిన మంత్రి :** రాష్ట్రం విడిపోయిన సందర్భంలో అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వం హజ్ హౌస్ నిర్మాణం చేపట్టాలని నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి ఫరూక్ అన్నారు. అందుకు అనుగుణంగానే కడప జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధుల విజ్ఞప్తి మేరకు జిల్లా కేంద్రమైన కడపలో హజ్ హౌస్ నిర్మాణానికి చంద్రబాబు రూ. 25 కోట్లు మంజూరు చేశారన్నారు. రూ. 13 కోట్లు ఖర్చు చేసి భవన నిర్మాణం, ఇతర పనులు చేసినప్పటికీ, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ తన సొంత జిల్లాలో హజ్ హౌస్ పెండింగ్ పనుల పూర్తికి ఒక్క రూపాయి కూడా విదల్చలేదని మంత్రి ఎద్దేవా చేశారు. జగన్ ఆ జిల్లా వాసి కాదా..? మైనారిటీలు అంటే ప్రేమ ఉండాలి కదా..? పులివెందులలో కూడా ముస్లిం మైనారిటీలు చాలామంది ఉన్నారు..! కదా..కానీ ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒక్క పని కూడా చేయలేదని మంత్రి ఫరూక్ ఘాటుగా స్పష్టం చేశారు. హజ్ భవనంలో కరోనా పేషెంట్లను తీసుకొచ్చి అందులో పెట్టారే తప్ప ఏ మాత్రం అభివృద్ధి చెయ్యలేదని, దీన్నిబట్టి మైనారిటీల పట్ల జగన్ వైఖరి, ఎంత ప్రేమ ఉందో స్పష్టం అవుతున్నదని మంత్రి వ్యంగ్యాస్త్రాలు సంధించారు. కడప హజ్ హౌస్ ను పూర్తి చేసే బాధ్యత తిరిగి మనమీదే పడిందని, చంద్రబాబు హామీ ఇచ్చారని మంత్రి పేర్కొన్నారు.

**అమరావతిలో హజ్ హౌస్, ఇస్లామిక్ సెంటర్ :** అమరావతిలో హజ్ హౌస్ నిర్మాణం, ఇస్లామిక్ సెంటర్ ఏర్పాటుకు చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో, ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతుందని మంత్రి ఫరూక్ స్పష్టం చేశారు. సి ఆర్ డి ఏ పరిధిలో 10 ఎకరాలు కేటాయించాలని మంత్రి నారాయణ గారిని కోరడం జరిగిందన్నారు. మన రాష్ట్రం– మన ఏంబార్కేషన్ సెంటర్ నుంచే హజ్ కు యాత్రికులు వెళ్లేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. బెంగళూరు, చెన్నై, హైదరాబాద్ ల నుంచి కాకుండా విజయవాడ గన్నవరం ఎయిర్పోర్ట్ నుండి హజ్ కు వెళ్లే ప్రతి ఒక్కరికి రూ. లక్ష రాయితీ ఆర్థిక సహకారం ప్రభుత్వం అందిస్తున్నదన్నారు. 2025 లో 72 మంది యాత్రికులకు రూ. లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించామన్నారు. ఈసారి సుమారు 540 మంది విజయవాడ కేంద్రం నుండి బయలుదేరే అవకాశముందని తెలిపారు.

కడప హజ్ హౌస్ భవనం లో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకుని భవనాన్ని వినియోగంలోకి తెస్తామన్నారు. మైనారిటీ ల సంక్షేమానికి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.

# త్వరలో 1,291పారిశుధ్య, 142కుక్, కమాటీల పోస్టుల భర్తీ : అసెంబ్లీలో మంత్రి సవిత

- కొత్తగా 10 ఎంజేపీ స్కూళ్ల ఏర్పాటు
- 6 బీసీ గురుకులాలు జూనియర్ కళాశాలలుగా అప్ గ్రేడ్
- పారిశ్రామిక వేత్తలుగా బీసీలు
- వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం
- 20 నెలల్లో వివిధ పథకాల ద్వారా రూ.31,331 కోట్ల పంపిణీ
- జిల్లా కేంద్రాల్లో బీసీ భవనాల నిర్మాణం : మంత్రి సవిత



**అమరావతి(జర్నలిస్ట్ ఫైల్) :** త్వరలో బీసీ హాస్టళ్లలో 1,291 మంది పారిశుధ్య సిబ్బంది, 142 మంది కుక్ కమాటీ పోస్టులు భర్తీ చేయనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. రాష్ట్రంలో కొత్తగా 10 ఎంజేపీ బీసీ గురుకులాలను స్థాపించబోతున్నామని, ఆరు గురుకులా పాఠశాలలను జూనియర్ కాలేజీలుగా అప్ గ్రేట్ చేయబోతున్నామన్నారు. బీసీలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దనున్నామని, ఇందులో భాగంగా ఎంఎస్ఎంఈ పార్కుల్లో వారికి అవకాశమివ్వనున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 20 నెలల కాలంలో డీబీటీ, నాన్ డీబీటీ విధానంలో సముద్రంలో చేపల వేట ఉపశమన పథకం, తల్లికి వందనం, దీపం–2, ఆటో డ్రైవర్ సేవలో, ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా ఫించన్ల కింద 1,59,99,934 మంది బీసీ లబ్ధిదారులకు రూ.31,331.25 కోట్లు అందించామన్నారు. బడ్జెట్ సమావేశాల సందర్భంగా మంగళవారం అసెంబ్లీలో ఎమ్మెల్యే సీహెచ్.వంశీకృష్ణ ప్రశ్నకు మంత్రి సవిత స్పందించారు. అన్న ఎన్టీఆర్, సీఎం చంద్రబాబునాయుడు బీసీలకు రెండు కళ్లలాంటి వారన్నారు. బీసీల అభ్యున్నతికి సీఎం చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. 2014–19లోనూ, ప్రస్తుతం బీసీలను అన్ని విధాలా ఆదుకోడానికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ఆదరణ 1.0, ఆదరణ 2.0 పథకాలను సీఎం చంద్రబాబు అమలు చేశారని, త్వరలో ఆదరణ 3.0 పథకానికి శ్రీకారం చుట్టబోతున్నారని వెల్లడించారు. బీసీలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ప్రతి కుటుంబం నుంచి ఒకరు పారిశ్రామికవేత్త అనే పాలసీ ద్వారా బీసీలకు ఎంఎస్ఎంఈ పార్కుల్లో ప్రాధాన్యమిస్తున్నారని మంత్రి సవిత తెలిపారు.

**త్వరలో 10 ఎంజేపీ గురుకులాల స్థాపన :** 1,100 బీసీ సంక్షేమ హాస్టళ్లలో 84,446 మంది విద్యార్థులకు వసతి, 109 ఎంజేపీ గురుకులా పాఠశాలల్లో 39,832 మందికి వసతితో పాటు విద్యా బోధన చేస్తున్నామని మంత్రి సవిత తెలిపారు. పీఎం–యశ్వసీ పథకం కింద 3,05,840 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరేలా రూ.145 కోట్లు విడుదల చేశామన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు హాస్టళ్లు, గురుకులాల్లో యూపీఎస్ లు, ఆర్వో ప్లాంట్లు, దోమ తెరలు, వంటగది పాత్రలు వంటి సౌకర్యాలు అందించడానికి రూ.69.33 కోట్లు మంజూరు చేశామన్నారు. హాస్టళ్లలో 1,291 మంది పారిశుధ్య సిబ్బందిని, 142 మంది అదనపు వంటవారిని, కామాటీ పోస్టులను త్వరలో భర్తీ చేయనున్నామన్నారు. రూ.160.60 కోట్లతో ఎంజేపీ గురుకుల పాఠశాలల్లో నిర్మాణాలు, మరమ్మతులు చేపట్టమన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ కింద హాస్టళ్లలో 971 మరుగుదొడ్లు నిర్మిస్తున్నామన్నారు. ప్రస్తుతం ఆ పనులన్నీ పురోగతిలో ఉన్నాయన్నారు. ఎంజేపీ గురుకుల పాఠశాల విద్యార్థులకు ట్రాక్ సూట్లు, బూట్లు అందించామన్నారు. కొత్తగా 10 ఎంజేపీ బీసీ గురుకులాలను స్థాపించబోతున్నామని, 6 ఎంజేపీ గురుకులాలను జూనియర్ కాలేజీలుగా అప్ గ్రేట్ చేయబోతున్నామని తెలిపారు. పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్పులు(ఎంటీఎఫ్) కోసం రూ.420.72 కోట్లు, ట్యూషన్ ఫీజు రీయింబర్స్ మెంట్ (ఆర్టీఎఫ్) కోసం రూ.933.76 కోట్లు కేటాయించామన్నారు.

**జిల్లా కేంద్రాల్లో బీసీ భవనాల నిర్మాణం :** రాష్ట్రంలో 13 బీసీ స్టడీ సర్కిళ్లతో పాటు విజయవాడలోని గొల్లపూడిలో సివిల్ సర్వీసెస్ కోచింగ్ కోసం ప్రత్యేక స్టడీ సర్కిల్ ఏర్పాటు చేశామని మంత్రి సవిత తెలిపారు. బీసీ స్టడీ సర్కిళ్ల ద్వారా మెగా డీఎస్సీ కోసం 6,364 మందికి ఉచిత శిక్షణ ఇవ్వగా, 281 మంది టీచర్లగా ఎంపికయ్యారన్నారు. 13 ఉమ్మడి జిల్లాల కేంద్రాల్లో బీసీ భవనాలను మంజూరు చేయగా, చిత్తూరు, శ్రీకాకుళం జిల్లాల్లో ఆ భవన నిర్మాణాలు పూర్తయ్యాయన్నారు. ఏలూరు, నెల్లూరు, కర్నూలులో పనులు పురోగతిలో ఉన్నాయని, ఆయా భవనాల నిర్మాణాలకు రూ.18.69 కోట్లు అవసరమై ఉందని తెలిపారు.

**20 నెలల్లో బీసీలకు రూ.31,331 కోట్ల పంపిణీ :** కూటమి ప్రభుత్వం ఏర్పడిన 20 నెలల్లో డీబీటీ, నాన్ డీబీటీ విధానంలో సముద్రంలో చేపల వేట ఉపశమన పథకం, తల్లికి వందనం, దీపం–2, ఆటో డ్రైవర్ సేవలో, ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా ఫించన్ల కింద 1,59,99,934 మందికి రూ.31,331.25 కోట్లు అందించామని మంత్రి సవిత తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు స్వర్ణకార కార్పొరేషన్ ను స్థాపించామన్నారు.

గీత కులాలకు మద్యం దుకాణాల్లో 10 శాతం రిజర్వేషన్లు కల్పించామన్నారు. ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి చేనేత మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్ అందించబోతున్నామన్నారు. సెలూన్లు ఉన్న నాయీ బ్రాహ్మణులకు 150 నుంచి 200 యూనిట్లకు ఉచిత విద్యుత్ పెంచామన్నారు.

Edited, Printed and Published by D.Ajay at Express Printers and Publishers D.No. 3-28-1, Brundavan Gardens, Guntur (A.P)-522006. RNI No. 52813/1993.
Administration Office : 126-352, Between 4th & 5th lanes , Kodandarama Nagar, Gorlavaripalem Donka, Gorantla, Guntur (AP)-522034. Ph 8106539118, 7416812467